జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



# ఆదిలాబాద్
## మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శుక్రవారం 15 మే 2026 పేజీలు : 8

## " నీట్" పేపర్ లీక్‌పై మంచిర్యాల ఐ.బి అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ భారీ ధర్నా




## గరీబి హటావో పథకం ద్వారానే గతంలో
# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

### ఇందిరమ్మ పథకంలో ఎలాంటి అవకతవకలు లేవు

### మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి



గరీబి హటావో పథకం ద్వారానే గతంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరిగిందని , నేడు ఇందిరమ్మ పథకంలో ఎలాంటి అవకతవకలు లేవని మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు .మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గంలోని కోటపల్లి మండలం దేవులవాడ గ్రామంలో గురువారం ఇందారపు భాగ్యలక్ష్మి -- శరత్ నూతన ఇందిరమ్మ గృహప్రవేశ మహోత్సవంలో కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమలాంటి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినందుకు కుటుంబ సభ్యులు మంత్రిని శాలువాతో సత్కరించారు. అనంతరం మంత్రి వివేక్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోందని, ఆరు గ్యారంటీలను విజయవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గరీబి హటావో పథకం ద్వారా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించారని గుర్తుచేశారు.

## ఎన్నికల జాబితాలో పారదర్శకత ప్రజాస్వామ్య బలోపేతానికి కీలకం

భారత ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్

పాల్గొన్న మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



## ధాన్యాన్ని త్వరితగతిన
# దిగుమతి చేయాలి

### మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



# మంచిర్యాల పోచమ్మ చెరువు కట్ట కింద ఈనెల 17న హిందూ సమ్మేళనం

## హిందూ సమ్మేళనం సమితి నిర్వాహకుల పిలుపు

## హిందూ సమ్మేళనం కరపత్రాలు విడుదల

**మంచిర్యాల, 14, మే (ప్రజా జ్యోతి):** మంచిర్యాల టూ టౌన్ పరిధిలోని హమాలీవాడ, రాజీవ్ నగర్, దొరగారిపల్లి, గోపాల్వాడ, తిలక్‌నగర్, సూర్యనగర్, చున్నంబట్టి వాడ, అశోక్ రోడ్, భగవంతం వాడ ప్రాంతాల హిందూ బంధువుల ఆధ్వర్యంలో ఈనెల 17 ( ఆదివారం) న సాయంత్రం 6 గంటలకు శివాజీ గ్రౌండ్‌లో (పోచమ్మ చెరువు కట్ట కింద) హిందూ సమ్మేళనం నిర్వహించ నున్నట్లు హిందూ సమ్మేళనం సమితి నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి గురువారం శ్రీ భక్త ఆంజనేయ స్వామి-శిరిడి సాయి దేవాలయంలో ప్రత్యేక సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి సంబంధించిన " హిందూ సమ్మేళనం" కరపత్రాలను విడుదల చేశారు. టూ టౌన్ ప్రాంత ప్రముఖులు, హిందూ బంధువులు, ప్రజాప్రతి నిధులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, ధార్మిక సంస్థల ప్రతినిధులు సమన్వయంతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని నిర్ణయించి నట్లు నిర్వాహకులు తెలిపారు. హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సమితి అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కర్ణకంటి



రవీందర్, వీరచారి, 39 వ డివిజన్ కార్పొరేటర్ పూదరి సునీత-ప్రభాకర్, 56వ డివిజన్ కార్పొరేటర్ నల్ల శంకర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు సంతోష్ సంగర్కర్, పర్వతాల నర్సయ్య, దెబ్బట శంకర్, మోహన్ రెడ్డి, సదానందం, సాగిరే సంతోష్, నాగవెల్లి శ్రీనివాస్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు. హిందూ సమ్మేళనం సమితి, టూ టౌన్ (శివాజీ బస్తి), మంచిర్యాల ఆధ్వర్యంలో కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

# ఎన్నికల జాబితాలో పారదర్శకత ప్రజాస్వామ్య బలోపేతానికి కీలకం

**భారత ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్**

**పాల్గొన్న మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, 14 మే (ప్రజా జ్యోతి):** ఎన్నికల జాబితాలో పారదర్శకత ప్రజాస్వామ్య బలోపేతానికి అత్యంత కీలకమని భారత ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ అన్నారు. ఎంపిక చేసిన రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులతో గురువారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఎన్నికకు ముందు ఓటరు జాబితాలను నవీకరించడం ఎన్నికల సంఘం బాధ్యత అని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన, ఆయా నియోజకవర్గాల్లో సాధారణ నివాసితులైన ప్రతి అర్హ భారత పౌరుడు ఓటరుగా నమోదు కావచ్చని స్పష్టం చేశారు. యువ ఓటర్ల నమోదు, మహిళల భాగస్వామ్యం, దివ్యాంగులకు సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఇంటింటి సర్వేలు, పోలింగ్ స్థాయి అధికారుల పనితీరు, ఓటరు జాబితాలో పేర్ల నమోదు, తొలగింపు, సవరణ ప్రక్రియలను ఖచ్చితత్వంతో నిర్వహించాలని ఆదేశించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ నిర్ణీత కాలపట్టికలో ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని తెలిపారు. గతంలో కూడా దేశవ్యాప్తంగా పలు మార్లు ప్రత్యేక సవరణ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించినట్లు గుర్తుచేశారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా అర్హులైన ఏ పౌరుడూ ఓటు హక్కు కోల్పోకుండా, అనర్హులు జాబితాలో చేరకుండా ఎన్నికల రిటర్నింగ్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. 27,అక్టోబర్, 2025 నాటికి ఉన్న ఓటర్లందరికీ పాక్షికంగా పూరించిన ఎన్యూమరేషన్ ఫారమ్‌లను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ ఫారమ్‌ల సేకరణ కోసం బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటిని కనీసం మూడు సార్లు సందర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్యూమరేషన్ ఫారమ్ అందజేసిన ఓటర్లందరినీ ముసాయిదా జాబితాలో చేర్చనున్నట్లు



తెలిపారు. విచారణ లేకుండా ఏ ఓటరు పేరును జాబితా నుంచి తొలగించరాదని స్పష్టం చేశారు. సవరణ ప్రక్రియలో భాగంగా పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ చేపట్టనున్నట్లు తెలిపారు. ఏ పోలింగ్ కేంద్రంలోనూ 1,200 మందికిపైగా ఓటర్లు ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. హై-రైజ్ భవనాలు, మురికివాడల్లో కొత్త పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు, ఒకే కుటుంబ సభ్యుల ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని కోరినట్లు తెలిపారు. ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించిన అనంతరం దానిని వెబ్‌సైట్‌తో పాటు స్థానిక కార్యాలయాల్లో అందుబాటులో ఉంచనున్నట్లు చెప్పారు. పేర్ల చేర్పులు, తొలగింపులు, సవరణల కోసం ఫారమ్ 6, 7, 8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తుదారుల అర్హతను విచారణ ద్వారా నిర్ధారించిన తరువాత తుది నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. తుది జాబితా ప్రచురణ అనంతరం ఎవరైనా అసంతృప్తిగా ఉంటే జిల్లా మేజిస్ట్రేట్‌కు అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

# ఆసిఫాబాద్ ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్‌కు ఘన సన్మానం

**పట్టణ అభివృద్ధికి సహకరించాలని నాయకుల విజ్ఞప్తి**



**ఆసిఫాబాద్ మే 14 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ పట్టణ అభివృద్ధి మరియు ప్రజా సమస్యల పరిష్కారంలో మున్సిపల్ అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షిస్తూ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ అబ్దుల్లా భాయ్ ఆధ్వర్యంలో ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు మరియు నాయకులు కమిషనర్‌కు అభినందనలు తెలియజేసి, పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జె. వినోద్ ఆర్. కార్తీక్, , వి. గోవింద్, కె. స్వప్న రాణి, ఎల్. తారాబాయి, కె. కృష్ణమ్మ, కె. పుష్పలత పాల్గొని మాట్లాడారు. పట్టణంలోని పారిశుధ్యం, తాగునీటి సరఫరా, రోడ్ల అభివృద్ధి వంటి అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని వారు కోరారు. అలాగే డీసీసీ వైస్ ప్రెసిడెంట్ తారీక్, నిఖిల్, రాజేందర్ తదితర నాయకులు మరియు కార్యకర్తలు కూడా కార్యక్రమంలో పాల్గొని మున్సిపల్ అధికారులకు తమ మద్దతు తెలిపారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో కొనసాగగా, నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు.

# ఇందారం ఓపెన్ కాస్ట్ గనిలో టిబీజీకేఎస్ నూతన పిట్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**మంచిర్యాల, మే 14 (ప్రజా జ్యోతి):** తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబీజీకేఎస్) ఆధ్వర్యంలో మంచిర్యాల శ్రీరాంపూర్ ఏరియా లోని ఇందారం ఓపెన్ కాస్ట్ గనిలో నూతన పిట్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టిబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి అనుమతితో శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు బండి రమేష్ నాయకత్వంలో ఈ ఎన్నికలను నిర్వహించారు. ఈ సందర్భంగా పిట్ సెక్రటరీగా దర్ని దేవేందర్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీగా ఎండపల్లి దేవేందర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం నాయకత్వం ప్రకటించింది. నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, గనిలో భద్రతా ప్రమాణాల మెరుగుదల కోసం కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని, గనిలో భద్రత, సౌకర్యాలు, ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం డిప్యూటీ ప్రధాన కార్యదర్శి జాహిద్ పాషా, సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్వేష్ రెడ్డి, గడ్డం మల్లన్న, గోగార్ల గోపాల్, రమణ కుమార్, ఆకుల సతీష్, జాలిగాపు రమేష్, సంపత్, తిరుపతి తదితర నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## గరీబి హటావో పథకం ద్వారానే గతంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

**ఇందిరమ్మ పథకంలో ఎలాంటి అవకతవకలు లేవు**

**మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి**



**మంచిర్యాల, 14, మే (ప్రజా జ్యోతి):** గరీబి హటావో పథకం ద్వారానే గతంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరిగిందని , నేడు ఇందిరమ్మ పథకంలో ఎలాంటి అవకతవకలు లేవని మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు .మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గంలోని కోటపల్లి మండలం దేవులవాడ గ్రామంలో గురువారం ఇందారపు భాగ్యలక్ష్మి -- శరత్ నూతన ఇందిరమ్మ గృహప్రవేశ మహోత్సవంలో కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమలాంటి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినందుకు కుటుంబ సభ్యులు మంత్రిని శాలువాతో సత్కరించారు. అనంతరం మంత్రి వివేక్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోందని, ఆరు గ్యారంటీలను విజయవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గరీబి హటావో పథకం ద్వారా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించారని గుర్తుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందని, ఈ పథకం రోల్ మోడల్‌గా నిలుస్తోందన్నారు. మారుమూల గ్రామాల్లోని నిరుపేదల సొంతింటి కలను ఇందిరమ్మ పథకం నెరవేరుస్తోందని తెలిపారు .ఇందిరమ్మ పథకంలో ఎలాంటి అవకతవకలు లేవని, ఇల్లు కట్టుకునే స్తోమత లేని కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచి ఇళ్లు నిర్మించి తీరుతుందని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యం అందించేందుకు ప్రభుత్వం రూ.12 వేల కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. గత పదేళ్ల టీఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డులను అందజేస్తోందని పేర్కొన్నారు. నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో హమాలీల కొరత ఏర్పడి కొన్ని ప్రాంతాల్లో ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని జిల్లా కలెక్టర్లకు రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. వారం రోజుల్లో సమస్యలు పరిష్కారమవుతాయని, రైతులు ఆందోళన చెందవద్దని, చివరి గింజ వరకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. జూన్ 2న ఇందిరమ్మ ఇండ్ల రెండో విడత పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందని, అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరత ద్వారా మారుమూల గ్రామాలకు శుద్ధ త్రాగునీరు అందించాలి

**కలెక్టర్ కె హరిత**

**కొమురం భీం జిల్లా ప్రతినిధి ( వాంకిడి ) మే 14 ప్రజా జ్యోతి** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో వేసవి కాలం దృష్ట్యా ప్రతి గ్రామానికి మిషన్ భగిరత పథకం ద్వారా శ్రద్ధ జలం ను అందించాలని కలెక్టర్ కె హరిత అన్నారు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలోని ధనోరా గ్రామములోని మిషన్ భగిరత పంపు హౌస్ లను సందర్శించి పలు విభాగాలను పరిశీలించారు పంపు హౌస్ నుండి ఎన్ని మండలాలకు త్రాగు నీరును పంపింగ్ చేస్తారని ఎన్ని గ్రామాలకు నీరు అందుతుందని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా త్రాగు నీరుకు ఇబ్బందులు లేకుండా ప్రతి గ్రామానికి పంపింగ్ చేయాలన్నారు మోటార్లు పైపు లైన్ లు ఏమైనా లికేజీలు ఉంటే మర్మతులు చేసుకోవాలన్నారు తాగు నీరును నిరంతరం సరపరా అయ్యేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు అనంతరం కెరమెరి మండలంలోని కొరారి కోలం గూడ గ్రామాన్ని సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి యన్ ప్రకాష్ రావు తో కలిసి ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి లబ్దిదారులతో మాట్లాడారు ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ



గ్రామానికి 110 ఇండ్లను మంజూరు చేయగా 108 ఇండ్ల పనులను ప్రారంబించడం జరిగిందని 7 ఇండ్లు పూర్తయ్యాయని అన్నారు మిగితా ఇండ్లు వివిధ దశలో వున్నాయని ఇందులో 86 ఇండ్లు స్లాబ్ వేసేందుకు సిద్దంగా వున్నాయని అన్నారు లబ్దిదారులు తమ ఇండ్లను పూర్తి నాణ్యతతో నిర్మించుకోవలన్నారు గృహ నిర్మాణ శాఖ అధికారులు ప్రతి రోజు లబ్దిదారులతో మాట్లడి ఇళ్ళ నాణ్యతను పరిశీలించి త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు కార్యక్రమములో గృహ నిర్మాణ శాఖ అధికారులు లబ్ది దారులు తదితరులు పాల్గొన్నారు

# ధాన్యాన్ని త్వరితగతిన దిగుమతి చేయాలి

## మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



**మంచిర్యాల, మే 14 (ప్రజా జ్యోతి):** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు, గోదాములకు త్వరితగతిన తరలించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్‌లో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా రవాణా శాఖ అధికారి గోపి, కార్మిక శాఖ సహాయ కమిషనర్ క్రాంతి, రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు, ట్రాన్స్‌పోర్ట్ గుత్తేదారులతో వరి ధాన్యం కొనుగోలు, తరలింపు ప్రక్రియపై సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరతో ధాన్యాన్ని కొనుగోలు చేస్తోందని తెలిపారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని సూచించారు. సంబంధిత రైస్ మిల్లర్లు, అధికారులు ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. రోజుకు కనీసం 6 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడంతో పాటు 10 నుంచి 15 లారీల ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని సూచించారు. అవసరమైతే హమాలీల సంఖ్యను పెంచుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు, దిగుమతి ప్రక్రియ అనుసంధానంగా సాగాలని, రవాణా శాఖ ఆధ్వర్యంలో అవసరమైన లారీలను సమకూర్చడం జరుగుతుందని పేర్కొన్నారు. రైస్ మిల్లుల యజమానులు ధాన్యం దిగుమతి ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం తరలిస్తున్న లారీలను అటవీ చెక్‌పోస్టుల వద్ద నిలిపివేయకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. లారీ డ్రైవర్లు, సిబ్బందికి రైస్ మిల్లుల వద్ద తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాబ్‌లో వెంటనే నమోదు చేయాలని, తడిసిన ధాన్యాన్ని కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే పంపించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు రైస్ మిల్లర్లు అధికారులకు సహకరించాలని కోరారు. అనంతరం లక్షెట్టిపేట మండలం గుల్లకోట, మిట్టపల్లి గ్రామాల్లోని శివసాయి, శ్రీరామచంద్ర, శ్రీరామ రైస్ మిల్లులను జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, తహసీల్దార్ దిలీప్ కుమార్‌లతో కలిసి పరిశీలించారు. కేటాయించిన వరి ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకోవాలని, ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని రైస్ మిల్లు యజమానులకు సూచించారు. తదనంతరం దండేపల్లి మండలం లింగాపూర్‌లో గోదాముగా మార్పు చేసిన రామ్ లక్ష్మణ్ డిఫాల్టర్ రైస్ మిల్లును పరిశీలించి, ప్రభుత్వం కొనుగోలు చేసి కేటాయించిన ధాన్యాన్ని త్వరితగతిన దిగుమతి చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# " నీట్" పేపర్ లీక్‌పై మంచిర్యాల ఐ.బి అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ భారీ ధర్నా

## కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు

## తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై మండిపడ్డ కాంగ్రెస్ నేతలు

**మంచిర్యాల , 14, మే (ప్రజా జ్యోతి):** ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు మంచిర్యాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో " నీట్ " పరీక్షా పేపర్ లీకేజ్ ఘటనను నిరసిస్తూ గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. మంచిర్యాల ఎం ఎల్ ఎ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ ధర్నాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అత్యధిక సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూముల నరేష్, మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ దర్ని మధుకర్ లు మాట్లాడుతూ, " నీట్ " పరీక్ష పేపర్ లీకేజ్ ఘటన దేశవ్యాప్తంగా విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిందని ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. దేశంలో నిరుద్యోగం, పరీక్షల అవకతవకలు, పేపర్ లీకేజీలు రోజురోజుకూ పెరుగుతున్నా మోదీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. నీట్ పరీక్ష పేపర్ లీక్‌కు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లక్షలాది మంది విద్యార్థులు కష్టపడి చదువుకుంటే, కొందరు అవినీతి పరులు డబ్బుల కోసం పరీక్షా వ్యవస్థను కలుషితం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా తెలంగాణ




రాష్ట్రానికి కేంద్ర బీజేపీ ప్రభుత్వం అన్యాయం చేస్తోందని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. రాష్ట్రానికి రావలసిన నిధులు, ప్రాజెక్టుల మంజూరు, అభివృద్ధి పనుల్లో కేంద్రం వివక్ష చూపుతోందని విమర్శించారు. తెలంగాణ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో కేంద్రం విఫలమైందని, రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తోందన్నారు. దేశంలో ప్రజాస్వామ్య విలువలు క్షీణిస్తున్నాయని, విద్యా వ్యవస్థపై ప్రజలకు నమ్మకం తగ్గే పరిస్థితులు నెలకొన్నాయని కాంగ్రెస్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు, మహిళా నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ ఎం ఎస్ అనుబంధంలో బలమైన కొత్త కమిటీ ఏర్పాటు

## మంచిర్యాల జిల్లా ఆటో - ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

## కార్మిక హక్కుల కోసం పోరాటం ఉధృతం

**మంచిర్యాల, 14, మే (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా కేంద్రంలో గురువారం ఆటో అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్, హెచ్ ఎం ఎస్ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపర్తి సాయి కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు .హెచ్ ఎం ఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ రియాజ్ అహ్మద్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ట్రేడ్ యూనియన్‌ను బలోపేతం చేసే దిశగా ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యుల్లో నరెడ్ల శ్రీనివాస్ --- జిల్లా అధ్యక్షులు,తగరం శ్రీనివాస్ --- జిల్లా జనరల్ సెక్రటరీ, ఎండి షఫీ --- జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్,దుడ రాజన్న --- జిల్లా ఉపాధ్యక్షులను ఎన్నుకున్నారు .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం కొనసాగిస్తామని, ట్రేడ్ యూనియన్‌ను మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో అలసత్వం ప్రదర్శిస్తోందని విమర్శించారు. వెంటనే ఆ హామీలను



అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఆటో కార్మికులందరూ ఐక్యంగా ఉండి హెచ్ ఎం ఎస్ నాయకత్వంలో తమ సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఎంఎస్ ఆటో యూనియన్ నాయకులు బూడిద రమేష్, రాజారెడ్డి, రమేష్, మహేష్, తాజ్ బాబా, అజీముద్దీన్, పల్లపు శ్రీనివాస్, అలీ, సురేష్, క్రాంతికుమార్, సంపత్ తదితరులు పాల్గొన్నారు. యూనియన్ బలోపేతానికి మరియు ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి నూతన కమిటీ కృషి చేస్తుందని నాయకులు తెలిపారు.

## కెరమెరి తహసీల్దార్‌గా నాగార్జున బాధ్యతల స్వీకరణ



**కెరమెరి మే 14 ప్రజా జ్యోతి** కెరమెరి మండల నూతన తహసీల్దార్‌గా పి. నాగార్జున శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయంలో సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మండలంలోని ప్రజల రెవెన్యూ సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానని, ప్రభుత్వ పథకాల అమలులో జాప్యం లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యాలయానికి వచ్చే ప్రతి దరఖాస్తుదారుడితో మర్యాదగా వ్యవహరించి, పారదర్శకంగా సేవలందిస్తామని సిబ్బందికి సూచించారు. ప్రజలు దళారులను నమ్మకుండా నేరుగా తనను కలవాలని కోరారు.

## అధికారుల మౌనమే అక్రమ వెంచర్లకు బలం!

**--లేఅవుట్ అనుమతికి ఎగనామం**

**--కార్పొరేషన్ ఆదాయానికి గండి**



**మంచిర్యాలరూరల్ మే14(ప్రజాజ్యోతి)** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ సర్వే నంబర్ 326 విస్తీర్ణం 5ఎకరాలలో భారీ అక్రమ వెంచర్ వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి రావడం స్థానికంగా కలకలం రేపుతోంది. కార్పొరేషన్ నిబంధనలను తుంగలో తొక్కి,లేఅవుట్ అనుమతులు లేకుండానే వెంచర్ అభివృద్ధి చేసి ప్లాట్ల విక్రయాలు కొనసాగుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యమా?లేక అక్రమాలకు అండదండలా?అన్న అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.సాధారణంగా ఐదు ఎకరాల విస్తీర్ణంలో లేఅవుట్ అభివృద్ధి చేపట్టాలంటే కార్పొరేషన్ అనుమతులు తప్పనిసరి.అంతేకాకుండా దాదాపు 15 శాతం భూమిని కార్పొరేషన్ పేరిట మోర్టేజ్ చేయాలి. వివిధ ప్రభుత్వశాఖల అనుమతులు,అభివృద్ధి ఛార్జీలు,ఫీజుల రూపంలో ప్రభుత్వానికి రూ.25 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు ఆదాయం సమకూరే అవకాశం ఉంటుంది.కానీ ఈ వెంచర్ నిర్వాహకులు నిబంధనలను ఉక్కుపాతర వేసి కార్పొరేషన్ ఆదాయానికే భారీ గండి కొట్టినట్లు తెలుస్తుంది.1వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన ఈ అక్రమ వెంచర్ రెండు నెలలుగా కొనసాగుతున్నప్పటికీ,టౌన్ ప్లానింగ్ అధికారులు, మున్సిపల్ కార్పొరేషన్ యంత్రాంగం స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది."సాధారణ ప్రజలు చిన్న ఇంటి అనుమతికే కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తుంటే, ఇంత పెద్ద అక్రమ వెంచర్‌పై అధికారులు ఎందుకు మౌనం పాటిస్తున్నారు?" అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.కొందరు అధికారులు అక్రమ వెంచర్ నిర్వాహకులతో కుమ్మక్కై ఉన్నారనే ఆరోపణలు సైతం ప్రజల్లో వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించి అక్రమ వెంచర్‌ను తక్షణమే నిలిపివేసి, ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.లేని పక్షంలో భవిష్యత్తులో ఇలాంటి అక్రమ వెంచర్లు మరింత పెరిగే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి.డి.ఈ.వి యాదయ్య



**జన్నారం,మే14(ప్రజాజ్యోతి)** విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల జిల్లా విద్యాధికారి యాదయ్య సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా విద్యా వారోత్సవాలు సందర్భంగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాన్ని గురువారం రోజున మంచిర్యాల జిల్లా విద్యాధికారి యాదయ్య సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు 6 నుండి 9వ తరగతి చదువుతున్న తమ పిల్లలను సమ్మర్ క్యాంపుకు పంపిస్తే ఏదో ఒక స్కిల్ డెవలప్మెంట్ అవుతుందని కావున తల్లిదండ్రులు తమ పిల్లలను ఉదయం 8 గంటలకే క్యాంపుకు పంపించాలని కోరారు. అలాగే ప్రతి ఒక్క టీచరు ఐదుగురు విద్యార్థుల చొప్పున సమ్మర్ క్యాంపులో చేర్పించేలా కృషి చేయాలని సూచించారు. స్టోరీ టెల్లింగ్, నృత్యం, ఆర్ట్ క్రాఫ్ట్, డ్రాయింగ్, స్టిచ్చింగ్, టైలరింగ్ తిలకించి అత్యుత్తమ ప్రదర్శనలు చేసిన వారికి పెన్నులు బహుమానంగా అందించారు. 2026- 27 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య నమోదు పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ విజయ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు గోల్ల రామన్న, నాయకులు మోహన్ రెడ్డి ,తల్లిదండ్రులు టీచర్లు పాల్గొన్నారు

**జిల్లాకే ఆదర్శం కలమడుగు ప్రభుత్వ పాఠశాల**

మంచిర్యాల జిల్లాలోనే కలమడుగు ప్రభుత్వ పాఠశాల ఆదర్శంగా నిలుస్తుందని మంచిర్యాల జిల్లా డీఈవో యాదయ్య అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా కలమడుగు ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అకాడమిక్ సంవత్సరం లో జాతీయ ఉపకార వేతనాల్లో స్థానం పొందిందని, 2025 26 సంవత్సరంలో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లాలో ద్వితీయ స్థానం పొందిందని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపించాలని కోరారు. పాఠశాల డైరెక్టర్ ఎఫ్ఆర్ఎస్ ద్వారా ఉత్తమ హాజరు శాతం పొందిన పాఠశాల హెచ్ఎం కట్ట రాజమౌళికి ప్రశంసా పత్రం అందజేసి డీఈఓ అభినందించారు. పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు పొందిన విద్యార్థులను ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో కలమడుగు సర్పంచి బొంతల నాగమణి- మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ కారులకు గుర్తింపు కార్డు, 25,000 వేల పెన్షన్, 250 గజాల హౌస్ సెట్, ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు

**లతోపాటు, హెల్త్ కార్డు సౌకర్యం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం రైల్వే, బస్సు పాస్ ఇవ్వాలని డిమాండ్**

**ఉద్యమకారుల హక్కుల సాధనకై తెలంగాణ ఉద్యమకారుల వేదిక ఆధ్వర్యంలో:**

**ఈ నెల 16వ తేదీన హైదరాబాద్ లోని సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియం బషీర్బాగ్ లో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి సదస్సుకు:**

**రాష్ట్రంలోని 33 జిల్లాల ఉద్యమకారులు అందరూ ఆహ్వానితులే:**

**ఆధార్ కార్డ్, ఫోటో, ఉద్యమ సమయంలో నమోదైన కేసుల పూర్తి వివరాలతో హాజరై:**

**ఉద్యమకారుల రాష్ట్ర స్థాయి సదస్సును విజయవంతం చేయాలి:**

**తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ, వైస్ చైర్మన్ తోడేటి శంకర్ గౌడ్:**

**మే 14 సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** తెలంగా ణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ, వైస్ చైర్మన్ గౌడ్ పత్రిక ప్రకటన విడుదల చేస్తూ చరవాణి పై ఉద్యమకారుల హక్కు ల సాధనకై పలు విషయాలు వెల్లడించారు. అనంతరం వారు తెలిపిన వివరాల ప్రకారం తెలంగా ణ రాష్ట్రప్రభు త్వం ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల చైర్మన్ నరాల సత్యనారా యణ .,వైస్ చైర్మన్ తోడేటి శంకర్ గౌడ్ మాట్లా డుతూ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్రం సాధించడానికి అష్ట కష్టాలు పడి సర్వం కోల్పోయిన ఉద్యమ కారులు దినగాధ దుర్భర పరిస్థితుల్లో ఉన్నారని ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమకారు లకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ కారులకు గుర్తింపు కార్డు, 25 వేల రూపాయల పెన్షన్,250 గజాల ఇంటి స్థలం,ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు,బస్సు,రైల్వే, పాసు,ఉద్యమకా రుని కుటుంబంలో ఒక ఉద్యోగం ఇవ్వాలని 10 లక్షల రూపాయ లు హెల్త్ కార్డు సౌకర్యం కల్పించి ఉద్యమకారులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీల ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నెర వేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల వేదిక పక్షాన ఉద్యమ కారుల వేదిక రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ, వైస్ చైర్మన్ తోడేటి శంకర్ గౌడ్ డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ని 33 జిల్లాలా ఉద్యమకారులు తెలంగాణ ఉద్యమ కారుల వేదిక ఆధ్వర్యంలో ఈనెల 16వ శనివారం రోజున హైదరాబాద్ లోని సురవరం ప్రతాప్ రెడ్డి ఆడిటోరియం బషీర్ బాగ్ లో మధ్యాహ్నం రెండు గంటల నుండి 5 గంటల వరకు నిర్వహించే రాష్ట్ర స్థాయి సదస్సుకు వచ్చే ఉద్యమకారులు తమ వెంట ఆధార్ కార్డు, ఫోటో




ఉద్యమ సమయంలో నమోదైన కేసుల పూర్తి వివరాలతో హాజరై రాష్ట్రస్థాయి సదస్సును విజయవంతం చేయాలని ఉద్యమకారుల రాష్ట్ర చైర్మన్ న(రా)ల సత్యనారా యణ,వైస్ చైర్మన్ తోడేటి శంకర్ గౌడ్ కోరారు. ఈ రాష్ట్రస్థాయి సదస్సులో ఉద్యమ కారులు హక్కుల సాధనకై ఉద్యమకా రుల వేదిక సువర్ణ అక్షరాలతో తెలంగాణ చరిత్రలో లిఖించే విధంగా సదస్సు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున రాష్ట్ర సదస్సు కు 33 జిల్లాలోని తెలంగాణ ఉద్యమకారులందరు ఆహ్వానితులేనని అన్నారు. ఈ రాష్ట్రస్థాయి సద స్సులో ఉద్యమ కారుల డిమాండ్ లను ఏట్టి పరిస్థితిలో నెరవేర్చే విధంగా పక్కా ప్రణాళికతో ప్రభుత్వం దిగి వచ్చే విదంగా రూపా కల్పన చేయడం జరుగుతుందని ఉద్యమ కారుల వేదిక రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ, వైస్ చైర్మన్ తోడేటి శంకర్ గౌడ్ తెలిపారు.

## టేకు చెట్లు నరికినవారికి రిమాండ్ విధించిన న్యాయస్థానం




విశ్వసనీయ సమాచారం మేరకు జన్నారం రేంజ్ లోని చింతగూడ బీట్ లో ఈ నెల 12 న డాగ్ స్క్వాడ్ మరియు చింతగూడ అటవీ అధికారులు అక్రమంగా చెట్లు నరికి వేత కేసులో సల్ల రాజన్న ,కొమిరె రాజం, ఆర్.పొశం, మైనేని సురేష్ లను పట్టుకున్నారు. విచారణలో నిందితులు ఇతరులతో కలిసి రాత్రివేళలో అడవిలోకి ప్రవేశించి టేకు చెట్లను అక్రమంగా నరికి కలపను విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నారు. నిందితులను న్యాయస్థానం ముందు హాజరపరచగా వారికి రిమాండ్ విధించినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. అటవీ సంపదను నాశనం చేసే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని అడవి శాఖ అధికారులు హెచ్చరించారు ఈ దాడిలో డాగ్ స్క్వాడ్ బీట్ ఆఫీసర్ ఎల్ అనిల్ నాయక్, చింతగూడ సెక్షన్ అధికారి భోజనాయక్, బీట్ అధికారులు కృష్ణారావు, వెంకటేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతం



**మంచిర్యాలరూరల్ మే14(ప్రజాజ్యోతి)** రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన ధాన్యంను కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులు, గోదాములకు తరలించడం జరుగుతుందని, ధాన్యాన్ని వేగంగా దిగుమతి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండల కేంద్రంలో హాజీపూర్ పుష్పలతతో కలిసి రాజరాజేశ్వర రైస్ మిల్ ను సందర్శించి ప్రక్రియ పరిశీలించిన అనంతరం గాయత్రి రైస్ మిల్ లో ఏర్పాటు చేసిన గోదామును కొబ్బరికాయ కొట్టి ప్రారం భించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొను గోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి ప్రభుత్వ నిబంధనల ప్రకా రం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి జిల్లాలో గుర్తించిన గోదాములలో నిల్వ చేసి కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లే కుండా సజావుగా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని, కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చే వరి ధాన్యం తప్పనిసరిగా నిబం ధనల ప్రకారం శుభ్రపరచి, నాణ్యత ప్రమాణాలు పాటించేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం దెబ్బతినకుండా గోదాములలో నిల్వ చేయడం జరుగుతుందని,ఈ క్రమంలో లారీలు,హమాలీల కొరత,సమస్య లేకుండా ధాన్యం దిగుమతి త్వరగా పూర్తిచేసే విధంగా రైస్ మిల్లులు,లారీల యజమానులు, సంబంధిత అధికారులు సమ న్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మంగ,సీనియర్ అసిస్టెంట్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, 14, మే (ప్రజా జ్యోతి):** 2026-27 విద్యా సంవత్సరానికి గాను హైదరాబాద్ లోని బేగంపేటలో గల హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో 1వ తరగతిలో ప్రవేశం కొరకు షెడ్యూల్ కులములకు చెందిన అభ్యర్థుల నుంఛి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకు 2 సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. ప్రవేశం పొందాలనుకునే అభ్యర్థులు జిల్లా నివాసులై ఉండి జూన్ 1, 2019 నుండి మే 31, 2020 మధ్య జన్మించి ఉండాలని, జనన ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా మీ సేవ/ మున్సిపల్ కార్పొరేషన్/ తహసీల్దార్ ద్వారా జారీ చేయబడి ఉండాలని తెలిపారు. అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో 1 లక్ష 50 వేల లోపు, పట్టణ ప్రాంతాలలో రూ.2 లక్షల లోపు ఉండాలన్నారు. అభ్యర్థులు తమ దరఖాస్తుతో పాటు కుల, ఆదాయ, జనన తేదీ, నివాస ధ్రువపత్రాలు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు జత చేసి ఈ నెల 29వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. జూన్ 1వ తేదీన డ్రా పద్ధతిన అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు .ఇతర వివరాలకు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయంలో పనివేళలలో సంప్రదించాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని మున్సిపల్ పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ కార్మికులకు టోపీల పంపిణీ



**మంచిర్యాల, 14, మే (ప్రజా జ్యోతి):** వేసవికాలంలో పెరుగుతున్న ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, ఇంజనీరింగ్ కార్మికులకు టోపీలను గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేయర్ ధర్ని మధు, డిప్యూటీ మేయర్ చల్లా రమ్య మహేష్, మున్సిపల్ కమిషనర్ జి.అన్వేష్ లు పాల్గొని కార్మికులకు టోపీలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండుతున్న ఎండల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికుల ఆరోగ్య రక్షణ కోసం అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడం మున్సిపల్ కార్పొరేషన్ బాధ్యత అని తెలిపారు. కార్మికులు తగిన జాగ్రత్తలు పాటిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేటర్, యూనియన్ గౌరవ అధ్యక్షులు శుద్ధమల్ల హరికృష్ణ, కార్పొరేటర్ రాచకొండ గోపాలరావు, కార్పొరేటర్ సంపత్ రెడ్డి, యూనియన్ నస్పూర్ అధ్యక్షులు కొయ్యల వెంకటి, వర్కింగ్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల సిమెంట్ కంపెనీ రియల్ ఎస్టేట్ కుట్రలను అడ్డుకోవాలి

**రాష్ట్ర ప్రభుత్వమే ప్లాంట్‌ను స్వాధీనం చేసుకుని నడిపించాలి**

**నరెడ్ల శ్రీనివాస్, హింద్ మజ్దూర్ సభ (హెచ్ఎంఎస్) జిల్లా అధ్యక్షులు**

**మంచిర్యాల, 14,మే (ప్రజా జ్యోతి):** మంచిర్యాల పారిశ్రామిక వారసత్వానికి ప్రతీకగా నిలిచిన మంచిర్యాల సిమెంట్ కంపెనీ (పూర్వపు ఏసీసీ) భవితవ్యంపై గత కొన్ని రోజులుగా వెలువడుతున్న వార్తలు జిల్లాలో కార్మికులు, నిరుద్యోగ యువత, ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని హింద్ మజ్దూర్ సభ (హెచ్ఎంఎస్) జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, సంబంధిత అధికారులు వెంటనే జోక్యం చేసుకుని పరిశ్రమను కాపాడాలని డిమాండ్ చేశారు. కంపెనీని కావాలనే నష్టాల్లోకి నెట్టి దాదాపు 438 ఎకరాల విలువైన పారిశ్రామిక భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారాలకు వినియోగించాలనే కుట్రలను ప్రభుత్వం వెంటనే అడ్డుకోవాలని కోరారు. ఈ భూములపై ఎటువంటి లేఔట్లు, వెంచర్లు లేదా వాణిజ్య అనుమతులు ఇవ్వకూడదని స్పష్టం చేశారు. మంచిర్యాల జిల్లాలో వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పించిన ఈ పరిశ్రమను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని ప్లాంట్‌ను స్వాధీనం చేసుకుని ప్రభుత్వ ఆధ్వర్యంలో తిరిగి ప్రారంభించాలని అన్నారు. పరిశ్రమ పునరుద్ధరణ ద్వారా స్థానిక యువతకు భారీ స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. గతంలో ఈ పరిశ్రమలో పనిచేసిన కార్మికుల జీతాలు, పీఎఫ్, గ్రాట్యుటీ తదితర బకాయిలు ఇంకా చెల్లించకపోవడంతో అనేక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. బ్యాంకు వేలం ద్వారా వచ్చే



మొత్తంలో మొదటి ప్రాధాన్యత కార్మికుల బకాయిల చెల్లింపుకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులను విదేశాలకు పంపుతామని చెప్పే పాలకులు, కళ్ల ముందే మూతపడుతున్న పరిశ్రమలను కాపాడటంలో ఎందుకు విఫలమవుతున్నారని ప్రశ్నించారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, కార్మిక శాఖ మంత్రి వెంటనే స్పందించి కార్మిక సంఘాలతో సమీక్ష సమావేశం నిర్వహించి ప్లాంట్ పునరుద్ధరణపై స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ప్లాంట్‌ను ప్రభుత్వ ఆధ్వర్యంలో పునరుద్ధరించే చర్యలు చేపట్టకపోతే హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్మికులు, నిరుద్యోగ యువత, ప్రజాసంఘాలను ఏకం చేసి భారీ ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో హెచ్ఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపర్తి సాయి కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి షఫీ, మంచిర్యాల పట్టణ నాయకులు దున్నపోతుల రమేష్, పల్లపు శ్రీనివాస్, పురాణపు క్రాంతి, అనంతుల మహేష్, ఎండి అలీ, చల్ల సురేష్, ఎండి షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్స్ పై అదనపు కలెక్టర్ సీరియస్!





**మంచిర్యాలరూరల్ మే14(ప్రజాజ్యోతి)** జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ జరుగుతున్నప్పటికీ, దిగుమతి ఆలస్యాలు రైతుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. కొనుగోలు కేంద్రాల వద్ద రోజుల తరబడి ధాన్యం నిల్వ ఉండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాములు స్వయంగా రంగంలోకి దిగి అధికారుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. గురువారం జైపూర్ మండలం రామారావుపేటలోని సుముఖ డిఫాల్టర్ రైస్ మిల్లు, హాజీపూర్ మండలం నర్సింగాపూర్‌లోని రాజరాజేశ్వరి డిఫాల్టర్ రైస్ మిల్లులను కార్మిక శాఖ సహాయ కమిషనర్ క్రాంతితో కలిసి అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రోజుకు కనీసం 10 నుంచి 15 లారీల ధాన్యాన్ని దిగుమతి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం రైతుల కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నాణ్యమైన ధాన్యాన్ని సేకరిస్తున్నప్పటికీ, రవాణా మరియు దిగుమతి వ్యవస్థలో నిర్లక్ష్యం కారణంగా రైతులకు మళ్లీ భారమవుతున్నదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొనుగోలు చేసిన ధాన్యం గోదాములు, రైస్ మిల్లుల వద్ద పేరుకుపోతుండగా అధికారులు ఇప్పటివరకు ఎందుకు స్పందించలేదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. హమాలీల కొరతను కూడా ప్రధాన సమస్యగా గుర్తించిన అదనపు కలెక్టర్ అవసరమైతే కార్మికుల సంఖ్యను పెంచాలని సూచించారు. కార్మిక శాఖ ఆధ్వర్యంలో హమాలీలను ఏర్పాటు చేసినప్పటికీ, దిగుమతి ప్రక్రియ వేగం మాత్రం ఆశించిన స్థాయిలో లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి కొనుగోలు ప్రక్రియలో సమన్వయం లోపిస్తే రైతులే నష్టపోతారని, అధికారులు కేవలం సమావేశాలు, పర్యటనలకే పరిమితం కాకుండా భూమి స్థాయిలో చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# సింగరేణి కార్మిక సమస్యల పరిష్కారానికి యాజమాన్యం సానుకూల స్పందన

## పెండింగ్ డిపెండెంట్ ఉద్యోగాలు, ట్రాన్స్‌ఫర్లు, వైద్య బిల్లుల పరిష్కారానికి హామీలు

### రాష్ట్ర ఏఐటీయూసీ అధ్యక్షులు, వేజ్‌బోర్డ్ శాశ్వత సభ్యులు వాసిరెడ్డి సీతారామయ్య

**నస్పూర్, 14, మే (ప్రజా జ్యోతి) :**సింగరేణి కార్మిక సమస్యల పరిష్కారానికి యాజమాన్యం సానుకూల స్పందన వచ్చిందని పెండింగ్ డిపెండెంట్ ఉద్యోగాలు, ట్రాన్స్‌ఫర్లు, వైద్య బిల్లుల పరిష్కారానికి హామీలు ఇచ్చిందని రాష్ట్ర ఏఐటీయూసీ అధ్యక్షులు, వేజ్‌బోర్డ్ శాశ్వత సభ్యులు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు .మంచిర్యాల జిల్లా నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు, వేజ్‌బోర్డ్ శాశ్వత సభ్యులు వాసిరెడ్డి సీతారామయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మే 12న హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో డైరెక్టర్ (పర్సనల్) గౌతమ్ పొట్రు, ఐఏఎస్‌తో గుర్తింపు సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నాయకులు సమావేశమైనట్లు తెలిపారు. ఈ సమావేశంలో కార్మికులకు సంబంధించిన అనేక పెండింగ్ సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లగా, యాజమాన్యం సానుకూలంగా స్పందించి పలు కీలక హామీలు ఇచ్చినట్లు వెల్లడించారు. మెడికల్ బోర్డును ఒక నెలలోపు ఏర్పాటు చేస్తామని, సొంత ఇంటి పథకం మరియు పెర్క్స్‌పై ట్యాక్స్ సమస్యలను రాబోయే స్ట్రక్చర్ మీటింగ్‌లో చర్చించి అమలు విధానాలను ఖరారు చేస్తామని యాజమాన్యం తెలిపిందన్నారు. సొంత ఇల్లు ఉన్న కార్మికులు క్వార్టర్లు ఖాళీ చేస్తే వెంటనే క్వార్టర్ వెకేషన్ సర్టిఫికేట్ జారీ చేస్తామని, పెండింగ్‌లో ఉన్న 337 మందికి పైగా డిపెండెంట్‌లకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు వివరించారు. గనులపై డిపెండెంట్ ఉద్యోగాల దరఖాస్తులను కేసు వారీగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని, అనారోగ్యంతో ఆసుపత్రులకు వెళ్లిన కార్మికుల వైద్య బిల్లులను పరిష్కరిస్తామని తెలిపారు. మూడు సంవత్సరాల నిబంధనతో సంబంధం లేకుండా ఖాళీలు ఉన్నచోట వెంటనే ట్రాన్స్‌ఫర్లు చేస్తామని, మారుపేర్ల సమస్యను ప్రభుత్వ స్థాయిలో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అండర్ గ్రౌండ్ అలవెన్స్ కట్టింగ్ సమస్యను




పరిష్కరిస్తామని, డిస్మిస్ అయిన ఇతర కార్మికుల సమస్యలను సానుకూలంగా పరిశీలిస్తామని యాజమాన్యం తెలిపిందన్నారు. ఆసుపత్రుల్లో ఆధార్ వివరాలు మారిన వారికి సెల్ఫ్ డిక్లరేషన్ ఆధారంగా వైద్య సేవలు అందిస్తామని, ఓవర్‌మెన్‌లకు పెండింగ్ ప్రమోషన్లు మంజూరు చేస్తామని అన్నారు. అన్‌ఫిట్ అయిన మైనింగ్ మరియు ట్రేడ్స్‌మెన్ కార్మికులకు తగిన సర్ఫేస్‌లో సేమ్ ఉద్యోగాలు కల్పిస్తామని, రిటైర్డ్ కార్మికులకు నిలిపివేసిన లాభాల వాటా, దీపావళి బోనస్, పీఎల్ఆర్ చెల్లించేందుకు అంగీకరించినట్లు తెలిపారు. గోల్డెన్ హ్యాండ్‌షేక్ లేదా వీఆర్ఎస్ వంటి పథకాలను అమలు చేయబోమని డైరెక్టర్ స్పష్టం చేశారని, జనరల్ సమ్మెలో పాల్గొన్న కాంట్రాక్టు కార్మికులపై విధించిన పీనల్ వేజ్ కట్టింగ్‌ను నిలిపివేస్తామని హామీ ఇచ్చినట్లు సీతారామయ్య వివరించారు .ఇంకా మిగిలిన కీలక సమస్యలను త్వరలో సీఎండీ మరియు డైరెక్టర్ (పర్సనల్) స్థాయిలో జరిగే స్ట్రక్చర్ మీటింగ్‌లో చర్చించి పరిష్కరిస్తామని యాజమాన్యం హామీ ఇచ్చిందని వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ కందికట్ల వీరభద్రయ్య, బ్రాంచ్ సెక్రటరీలు శ్రీరాంపూర్ బాజీ సైదా, మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ కంది శ్రీనివాస్, ఆఫీస్ బేరర్ సుధాకర్, జీఎం చర్చల ప్రతినిధి సురేష్, పిట్ సెక్రటరీలు నర్సింగరావు, నాగేశ్వరరావు, మీడియా ఇంచార్జ్ రాజ్ కుమార్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ సకినాల నరసయ్య, నాయకులు సదానందం, శ్రీకాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో మహిళా శక్తికి భారీ అవకాశం

**తొలిసారిగా డంపర్ ఆపరేటర్లుగా మహిళలు**

**13 మంది మహిళా ఉద్యోగులకు హెవీ వాహనాల శిక్షణ పూర్తి**

**జైపూర్ మే 14 : ప్రజా జ్యోతి** సింగరేణి చరిత్రలో తొలిసారిగా మహిళలు భారీ డంపర్లను నడిపేందుకు సన్నద్ధమవుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించడంతో సింగరేణి సంస్థ మహిళా డంపర్ ఆపరేటర్ల నియామకానికి శ్రీకారం చుట్టింది.ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గు ఓవర్ బర్డెన్ రవాణా కోసం వినియోగించే 60 నుంచి 100 టన్నుల భారీ డంపర్లను ఇప్పటివరకు పురుష ఉద్యోగులే నడిపేవారు. మండే ఎండలు, భారీ వర్షాలు, తీవ్రమైన చలి పరిస్థితుల్లో మూడు షిఫ్టుల్లో పనిచేయాల్సి ఉండటంతో ఈ బాధ్యతలను క్లిష్టమైనవిగా భావించేవారు.అయితే మహిళా శక్తిని ప్రోత్సహించాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేరకు సింగరేణి యాజమాన్యం మహిళలకు కూడా ఈ అవకాశాలు కల్పించేందుకు ముందుకొచ్చింది. ఆసక్తి గల మహిళా ఉద్యోగుల నుంచి దరఖాస్తులు స్వీకరించగా దాదాపు 35 మంది ముందుకు వచ్చారు.భారీ వాహనాల లైసెన్స్ అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని సిరిసిల్లలోని తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ (ట్రైడ్స్) ద్వారా మహిళలకు ఉచిత శిక్షణ అందించారు. ఇందులో 13 మంది మహిళా ఉద్యోగులు విజయవంతంగా శిక్షణ పూర్తి చేసి డంపర్ ఆపరేటర్లుగా పనిచేయడానికి సిద్ధమయ్యారు.



త్వరలో విడుదలయ్యే నియామకాలలో వీరికి అవకాశం కల్పించనున్నట్లు సంస్థ అధికారులు తెలిపారు.శిక్షణ పూర్తి చేసిన మహిళా ఉద్యోగులు మాట్లాడుతూ తొలుత భారీ డంపర్లను నడపగలమా అనే భయం ఉన్నప్పటికీ, ఇప్పుడు పూర్తి ఆత్మవిశ్వాసం వచ్చిందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్న ఈ కాలంలో గనుల్లో కూడా తమ ప్రతిభను నిరూపించగలమని పేర్కొన్నారు.ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.అధికారులు మాట్లాడుతూ సింగరేణిలో ఇప్పటికే మహిళలు పలు క్లిష్ట విభాగాల్లో సమర్థంగా పనిచేస్తున్నారని తెలిపారు. బెల్లంపల్లి ఖైరీగూడ ఓపెన్ కాస్ట్ గనిలో మహిళలతో ప్రత్యేక బ్లాస్టింగ్ బృందాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అలాగే సంస్థ చరిత్రలో తొలిసారిగా మహిళా రెస్క్యూ జట్టును కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇకపై కూడా వివిధ సాంకేతిక, క్లిష్టతర ఉద్యోగాల్లో మహిళలకు పురుషులతో సమాన అవకాశాలు కల్పిస్తామని అధికారులు స్పష్టం చేశారు.

## అదనపు కలెక్టర్‌ను కలిసిన “వాల్టా” రాష్ట్ర పర్యావరణవేత్త



**మంచిర్యాల, 14 మే (ప్రజా జ్యోతి):**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్యను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ “వాల్టా” పర్యావరణ రక్షణ అథారిటీ రాష్ట్ర పర్యావరణవేత్త గుండేటి యోగేశ్వర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్‌కు పచ్చని మొక్కను బహూకరించారు. ఈ సందర్భంగా జిల్లాలో పర్యావరణ పరిరక్షణ, ఘన వ్యర్థాల నిర్వహణ, వివిధ వాతావరణ పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అలాగే “వాల్టా” పర్యావరణ పరిరక్షణ చట్టంలోని చెట్లు, మట్టి, నీటి సంరక్షణ అంశాలపై చర్చించారు. జిల్లాలో పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు త్వరలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కృషి చేస్తామని గుండేటి యోగేశ్వర్ తెలిపారు.

## జిల్లా సరిహద్దుల గుండా వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి.

### పశువుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా

### ఏసిపి ఆర్ ప్రకాష్



**జన్నారం,మే14(ప్రజాజ్యోతి)** పశువుల అక్రమ రవాణా పై ప్రత్యేక నిగా ఉంచామని, జిల్లా సరిహద్దుల గుండా వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులకు మంచిర్యాల జిల్లా ఏసిపి ఆర్ ప్రకాష్ సూచించారు. రాబోయే బక్రీద్ పండుగను పురస్కరించుకొని అక్రమ రవాణాను అరికట్టడంతో పాటు, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలోని కలమడుగు గ్రామం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్ పోస్ట్ ను ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గురువారం మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్ తనిఖీ చేశారు. చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు.రికార్డులను పరిశీలించి, వాహనాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ నేపథ్యంలో పశువులను అక్రమంగా తరలించే వాహనాల తనిఖీ విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఇతర రాష్ట్రాల సరిహద్దుల నుంచి జరిగే పశువుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిగా ఉంచాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా సరిహద్దుల గుండా వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు.ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## వైద్యసేవలపై డీఎంహెచ్‌వో సమీక్ష



**మంచిర్యాల ప్రతినిధి మే14(ప్రజాజ్యోతి)** మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఎస్.అనిత చెన్నూరు బస్తీ దవాఖానా భీమారం, అంగరాజుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి వైద్య సేవలను సమీక్షించారు. చెన్నూరు పట్టణంలో నిర్మాణంలో ఉన్న అర్బన్ పీహెచ్‌సీ భవన పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. వేసవి తీవ్రత దృష్ట్యా వడదెబ్బ నివారణ చర్యలు చేపట్టాలని,గ్రామాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.బీపీ,షుగర్ వంటి అసంక్రమణ వ్యాధులపై పరీక్షలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించాలని వైద్యులకు సూచించారు.

## ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ఏర్పాట్లకు చర్యలు

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె హరిత**




**ఆసిఫాబాద్ మే-14 ప్రజా జ్యోతి** జిల్లాలో ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ కొరకు అవసరమైన ఏర్పాట్లను చేపడుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె హరితా అన్నారు గురువారం సమీకృత కల్లెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో న్యూ డిల్లి లోని చీఫ్ ఎలక్షన్ కమిషన్ కార్యాలయం నుండి ముఖ్య ఎన్నికల అధికారి జ్ఞానేశ్వర్ కుమార్ ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) మువరాజ్ మార్మాట్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు తో కలిసి కలెక్టర్ హాజరైయ్యారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో చేపట్టే ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ కొరకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు భూత్ స్థాయి అధికారులు సూపర్ వైజర్లను నియమించి శిక్షణ అందించాలన్నారు రాజకీయ పార్టీల ప్రతినిదులతో సమావేశం ఏర్పాటు చేసి ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ యొక్క ప్రాముఖ్యతను తెలియజేయాలని రాజకీయ పార్టీల నుండి భూత్ స్థాయి ఏజెంట్ల జాబితాను తీసుకోవాలన్నారు నెలాఖరు వరకు ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు భూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటింటికి తిరిగి ఓటరు మ్యాపింగ్ ప్రక్రియను చేపడ్తున్నరన్నారు సవరణ ప్రక్రియ ప్రారంభమైనప్పుడు భూత్ స్థాయి అధికారులు ప్రతి ఓటరుకు ఎన్యుమరేషన్ పారాలు అందిస్తారని ప్రతి ఓటర్ అవసరమైన పత్రాలను జత పర్చి తిరిగి భూత్ స్థాయి అధికారుల కు అందజేస్తారని భూత్ స్థాయి అధికారులు ఎన్యుమరేషన్ పారాలు సేకరిస్తారన్నారు సవరణ ప్రక్రియ కార్యక్రమాన్ని పకడ్బందిగా నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమములో ఎన్నికల విభాగం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## ఉపాధి హామీ పనుల వద్దకు ఉపాధ్యాయులు

**--తపాలపూర్ పాఠశాల వినూత్న కార్యక్రమం**



**జన్నారం,మే14(ప్రజాజ్యోతి)**జన్నారం మండలంలోని తపాలాపూర్ జెడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు వినూత్నంగా ఎన్ ఆర్ఈజీఎస్ పనులు జరుగుతున్న ప్రదేశానికే వెళ్లి తల్లిదండ్రుల తో సమావేశం నిర్వహించారు.తల్లిదండ్రులు ఉపాధి హామీ పనుల్లో ఉన్నందున వారి సౌలభ్యం కోసం అటవీ ప్రాంతంలో పనులు జరుగుతున్న చోటికే వెళ్లి సమావేశం నిర్వహించారు. పాఠశాల ఎస్ఎస్‌సీ ఫలితాల్లో గత రెండేళ్లుగా 100% ఉత్తీర్ణతతో పాటు విద్యార్థులు మంచి మార్కులు సాధించారని ఉపాధ్యాయులు వివరించారు.ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు కల్పిస్తున్నామని, అనవసరంగా ప్రైవేట్ పాఠశాలల్లో వేలకు వేలు ఖర్చు పెట్టాల్సిన అవసరం లేదని తెలిపారు.దీనిపై స్పందించిన తల్లిదండ్రులు, గ్రామస్తులు ఉపాధ్యాయులు బాగా పని చేస్తున్నారని, పిల్లలకు చదువు బాగా వస్తుందని అభినందించారు. ఈ ఏడాది ప్రభుత్వ బడిలోనే అందరి పిల్లలను చదివిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తుంగూరి గోపాల్,ఈజీఎస్ ఎఫ్ఏ లక్ష్మణ్, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దు ఎస్పీ నీతికా పంత్

**గోరక్షణ పేరుతో దాడులు చేస్తే నేరమే**

**అక్రమ రవాణాపై పోలీసులకు సమాచారం ఇవ్వండి**

**సరిహద్దుల్లో 14 చెక్‌పోస్టులు: ఎస్పీ వెల్లడి**



**ఆసిఫాబాద్ మే 14 ప్రజా జ్యోతి** గోరక్షణ పేరుతో ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని, అలా చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ నీతికా పంత్ హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో గురువారం గోరక్షణ కమిటీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆమె కీలక సూచనలు చేశారు. ఆవులు, దూడల అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో వ్యక్తులపై దాడులు చేయడం, వాహనాలను ధ్వంసం చేయడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. అక్రమ రవాణా గమనించిన వెంటనే 8712670505, 87126705 57 నంబర్లకు, స్థానిక పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-100కు సమాచారం అందించాలని సూచించారు. జిల్లా సరిహద్దుల్లో ఇప్పటికే 14 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి మూడు షిఫ్టుల్లో పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని తెలిపారు. పశువుల అక్రమ రవాణా, అమ్మకం లేదా వధకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు పోలీసులకు సహకరించి శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమావేశంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సతీష్ పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెడితే కఠిన చర్యలు

**ఎస్పీ నితికా పంత్ హెచ్చరిక**



**ఆసిఫాబాద్ మే 14 ప్రజా జ్యోతి**వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, ఎక్స్ తదితర సోషల్ మీడియా వేదికల్లో వ్యక్తులను, వర్గాలను కించపరిచేలా ఉద్దేశపూర్వకంగా అవమానకర పోస్టులు, ఫొటోలు, వీడియోలు పెడితే చట్టరీత్యా నేరమని జిల్లా ఎస్పీ నితికా పంత్ హెచ్చరించారు.గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. కొంతమంది సామాజిక మాధ్యమాలను దుర్వినియోగం చేస్తూ ఇతరుల మనోభావాలు దెబ్బతీసేలా, సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టులు పెడుతున్నారని తెలిపారు. దీనివల్ల శాంతిభద్రతలకు భంగం కలిగే ప్రమాదం ఉందన్నారు.ముఖ్యంగా తప్పుడు ప్రచారాలు, అసత్య వార్తలు, మార్ఫింగ్ ఫొటోలు, అసభ్యకర వీడియోలు, వ్యక్తిగత ప్రతిష్ఠ దెబ్బతీసే కంటెంట్‌ను సోషల్ మీడియాలో ప్రచారం చేయడం తీవ్ర నేరమని స్పష్టం చేశారు. సైబర్ నేరాల చట్టాల ప్రకారం నిందితులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సోషల్ మీడియాలో ఏదైనా పోస్టు చేసే ముందు అది ఇతరులకు ఇబ్బంది కలిగిస్తుందా, చట్ట విరుద్ధమా అని తప్పనిసరిగా ఆలోచించాలని సూ చించారు. అసభ్యకర, విద్వేషపూరిత పోస్టులు గమనిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని ఎస్పీ పిలుపునిచ్చారు

## జిల్లాలో వేగంగా వరి ధాన్యం కొనుగోళ్లు

**46 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ**

**రైతులు ఆందోళన చెందవద్దు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, 14,మే (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లాలో నేటి వరకు 46 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసినట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. జిల్లాలో ఉన్న 11 రైస్ మిల్లులు, 9 ఎస్‌డబ్ల్యూసీ గోదాములు, 8 ప్రైవేట్ గోదాముల్లో ధాన్యం దిగుమతి జరుగుతోందని తెలిపారు. అదే విధంగా కరీంనగర్, పెద్దపల్లి జిల్లాలకు కూడా ధాన్యాన్ని తరలిస్తున్నట్లు వెల్లడించారు.జిల్లాలో ధాన్యం దిగుమతి జరుగుతున్న అన్ని ప్రాంతాల్లో ఎస్‌డబ్ల్యూసీ ఆధ్వర్యంలో హమాలీలను ఏర్పాటు చేసి వేగంగా దిగుమతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఎలాంటి అధైర్యానికి గురికావద్దని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల మేరకు రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే వెంటనే తూకం వేసి సంబంధిత మిల్లులు లేదా గోదాములకు తరలిస్తున్నామని స్పష్టం చేశారు.ధాన్యం దిగుమతిలో మరింత వేగం పెంచేందుకు అవసరమైన చోట్ల అదనపు హమాలీలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వెంటనే గోదాముల్లో దిగుమతి పూర్తి చేయాలని సూచించారు.అలాగే వరి ధాన్య కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు కొనుగోళ్లు వేగవంతం చేసి రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా ధాన్యాన్ని వెంటనే గోదాములు, మిల్లులకు తరలించాలని ఆదేశించారు. విధుల్లో అలసత్వం ప్రదర్శించిన వారిపై క్రమశిక్షణ చర్యలతో పాటు క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

## గిరిజన విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య

**బెస్ట్ అవైలబుల్ స్కీం కింద 56 మంది ఎంపిక: కలెక్టర్ హరిత**



**ఆసిఫాబాద్ మే 14 (ప్రజా జ్యోతి** గిరిజన విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ఉన్నత ప్రమాణాలతో కూడిన పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్య అందిస్తామని కలెక్టర్ కె. హరిత తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో 2026-27 విద్యా సంవత్సరానికి 3, 5, 8 తరగతుల విద్యార్థుల ఎంపికకు లక్కీ డ్రా నిర్వహించారు. మొత్తం 56 సీట్లలో పీవీటీజీలకు 5, ఏజెన్సీ విద్యార్థులకు 5 కేటాయించగా, మిగతా 46 సీట్లను లక్కీ డ్రా ద్వారా భర్తీ చేశారు. 3వ తరగతిలో 29, 5వ తరగతిలో 14, 8వ తరగతిలో 13 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు కలెక్టర్ వివరించారు. ఎంపికైన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో డీటీడబ్ల్యూవో రమాదేవి, అధికారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత



**లక్ష్మణ చాంద, మే 14 (ప్రజా జ్యోతి)** మండలంలోని కనకాపూర్ గ్రామంలో ఇటీవల అగ్నిప్రమాదంలో మృతి చెందిన రైతు మంద గంగన్న కుటుంబానికి గురువారం రోజున నిర్మల్ మార్కెట్ కమిటీ అధ్యక్షులు సోంభీమ్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వీరితో ఆత్మ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి, నాయకులు కోండ్ర నరేష్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సంగం వెంకటలక్ష్మి రాజు, వద్యాల్ సర్పంచ్ నరేష్ మహేష్ గౌడ్, ఆత్మ డైరెక్టర్ కిరణ్ ఠాకూర్ గ్రామస్తులు ఉన్నారు.

## గోదాం వద్ద మొక్కజొన్న తో ఉన్న ట్రాక్టర్ ఇంజన్ చోరీ



**లక్ష్మణ చాంద, మే 14 (ప్రజా జ్యోతి)** మొక్కజొన్న బస్తాలను తరలించడానికి తీసుకెళ్లిన మహేంద్ర ట్రాక్టర్ టీఎస్ 18 ఎఫ్ 9377 అను నెంబర్ గల ట్రాక్టర్ ఇంజన్ గురు వారం రోజున ఉదయం చోరీకి గురైంది. ట్రాక్టర్ ట్రాలీ మాత్రమే ఉంది. మొక్కజొన్న సంచులను గోదాంలో అన్లోడ్ చేయడానికి తీసుకొని వెళ్లారు. బుధవారం తెల్లవారు జామున అక్కడ వెహికల్ రద్దీ ఎక్కువగా ఉన్నందు వలన ట్రాలీ తో సహా అక్కడే వదిలి వెళ్లారు. గురువారం రోజున చూసే సరికి అక్కడ ట్రాలీ ఉండి ఇంజన్ లేకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

## డాక్టరేట్ అశోక్‌కు ఘన సన్మానం

**అట్రాసిటీ కమిటీ, గిరిజన సంఘం ఆధ్వర్యంలో సత్కారం**



**ఆసిఫాబాద్ మే 14 (ప్రజా జ్యోతి** లూసియానా అమెరికన్ రీసెర్చ్ యూనివర్సిటీ, పూణే నుంచి ఇటీవల గౌరవ డాక్టరేట్ అందుకున్న భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు డాక్టర్ అశోక్ మహోల్కర్‌ను శుక్రవారం జిల్లా కేంద్రంలో అట్రాసిటీ కమిటీ, గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు, అట్రాసిటీ కమిటీ సభ్యులు రేగుంట కేశవరావు మాదిగ మాట్లాడుతూ, ఉన్నత చదువులు చదివితేనే సమాజం గౌరవిస్తుందని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పారన్నారు. బుద్ధిజంతోపాటు సామాజిక సేవలో డాక్టరేట్ అందుకోవడం జిల్లాకే గర్వకారణమని అభినందించారు. ఈ కార్యక్రమంలో అట్రాసిటీ కమిటీ సభ్యులు ఇగరపు గణేష్, కొట్రగడే గంగుబాయి, గిరిజన సంఘం జిల్లా నాయకులు పర్చాకి కేశవరావు, పూజారి ఆత్రం పాండు పటేల్, గిరిజన సంఘం నాయకులు ఆత్రం వినోద్ కుమార్, సింగు, మహేష్, మనీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి

**-- పి.హెచ్.సి సూపర్వైజర్ సంతోష్**




**నేరడిగొండ, మే 14 (ప్రజాజ్యోతి ):** నేరడిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ షబానా తరన్నం అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా గురువారం కళాశాలలో నాలుగో రోజు సమావేశాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న రంగాల్లో నైపుణ్యం సాధించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ప్రిన్సిపాల్ సూచించారు. ఇదే ప్రభుత్వ కళాశాలలో చదివి నేడు వివిధ ఉద్యోగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ, ప్రస్తుత విద్యార్థుల్లో ధైర్యాన్ని నింపారు. పీహెచ్‌సీ సూపర్వైజర్ సంతోష్ కుమార్ పాల్గొని, ఎండ తీవ్రత దృష్ట్యా 'హీట్ స్ట్రోక్' బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. సమావేశం అనంతరం గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు కళాశాల సిబ్బంది కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జంతుశాస్త్ర అధ్యాపకుడు ఉపేందర్ రెడ్డి, అధ్యాపకులు మమత, ప్రవీణ్, గ్రామ పెద్దలు పూజ, నీలబాయి, రాములు తదితరులు పాల్గొన్నారు.

## సింగరాయపేటలో టీబీ వ్యాధిపై అవగాహన



**జన్నారం,మే 14(ప్రజాజ్యోతి)** జన్నారం మండలం సింగరాయపేట గ్రామంలో డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ సుధాకర్ నాయక్ ఆదేశాల మేరకు టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టీబీ వ్యాధిపై అవగాహన కల్పించారు. టీబీ వ్యాధి బారిన పడకుండా ఉండాలంటే ధూమపానం, మద్యపానం,చెడు వ్యసనాలు మానాలని వైద్యులు సూచించారు. టీబీ వ్యాధి లక్షణాలు,వ్యాప్తి, నివారణ,వ్యాధి సోకినపుడు తీసుకోవాల్సిన చికిత్సపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనుమానితులకు ఎక్స్‌రేలు తీశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తొడసం రజిత-రామ్‌పాల్, ఉప సర్పంచ్ బట్టు వరలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పీ నవనీల, హెల్త్ అసిస్టెంట్లు కొల్లూరి కమలాకర్, ఎండి రషీద్, పద్మ, ఎక్స్‌రే టెక్నీషియన్ రాజేష్, లింక్ వర్కర్ సుధారాణి, ఆశా కార్యకర్తలు తిరుమల, సుజాత, సుమలత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## టవర్ ఉన్న సిగ్నల్ లేదు - అధికారులకు పట్టింపు లేదు



**నేరడిగొండ, మే 14 (ప్రజాజ్యోతి):** నేరడిగొండ మండలంలోని కుమారి గ్రామంలో గత నాలుగు రోజులుగా జియో నెట్‌వర్క్ పూర్తిగా నిలిచిపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఫోన్లలో సిగ్నల్ లేకపోవడంతో అత్యవసర కాల్స్ కూడా చేయలేని పరిస్థితి నెలకొంది. ఫోన్ మాట్లాడాలంటే ఇళ్ల పైకి ఎక్కాల్సిన దుస్థితి ఏర్పడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జియో అధికారుల నిర్లక్ష్యం వల్ల ఎప్పుడు సిగ్నల్ వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని అయోమయ స్థితి నెలకొందని వారు మండిపడుతున్నారు. నెట్‌వర్క్ సమస్య కారణంగా గ్రామంలో ప్రభుత్వ సేవలు పూర్తిగా ప్రభావితమయ్యాయి. ముఖ్యంగా ఉపాధి హామీ పథకానికి సంబంధించిన ఆన్లైన్ హాజరు నమోదు చేయలేక పనులు నిలిచిపోయాయి. దీనివల్ల కూలీలకు ఉపాధి దెబ్బతింటుందని 'మెట్టు' ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా బ్యాంకింగ్ సేవలు, ఆన్లైన్ లావాదేవీలు, ఇతర డిజిటల్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ సమస్యపై పలుమార్లు జియో టెక్నీషియన్లకు, అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "వస్తున్నాం.. చేస్తున్నాం" అంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప, సమస్య పరిష్కారానికి ఎవరు ముందుకు రావడం లేదని ఆరోపిస్తున్నారు. తక్షణమే సాంకేతిక బృందాన్ని పంపించి నెట్‌వర్క్ సమస్యను పరిష్కరించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. సమస్య వెంటనే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని గ్రామస్తులు హెచ్చరించారు.

## కేజీబీవీ మరమ్మతు పనులకు భూమి పూజ చేసిన - ఎమ్మెల్యే



**నేరడిగొండ మే 14 (ప్రజాజ్యోతి):** నేరడిగొండ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ (కేజీబీవీ) పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, నాబార్డ్ నిధుల నుండి కేటాయించిన రూ. 68 లక్షలతో పాఠశాల మరమ్మతు పనులకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థినులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వసతులు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే అదనపు గదుల నిర్మాణం, పాత గదుల మరమ్మతులు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యా రంగ అభివృద్ధికి తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, మండల నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రానున్న పంట కాలానికి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే 14 ,( ప్రజాజ్యోతి ).**రానున్న పంట కాలానికి సంబంధించి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, వ్యవసాయ శాఖ టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని రైతులకు అన్ని పంటలకు నాణ్యమైన విత్తనాలు అందించాలని తెలిపారు. టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు విత్తన దుకాణాలు తనిఖీ చేస్తూ, విత్తనాల నాణ్యత పరిశీలించాలన్నారు. నకిలీ విత్తనాలు అమ్మేవారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో రైతులు నష్టపోకుండా చూడాలన్నారు.రానున్న పంట సాగు కాలానికి సంబంధించి సరిపడు యూరియా రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. యూరియా బుకింగ్ యాప్ ద్వారా రైతులకు యూరియా అందివ్వాలన్నారు. యూరియా అందివ్వడంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. వ్యవసాయేతర అవసరాలకు ఎరువులు మళ్లించకుండా చూడాలన్నారు. సహజ ఎరువులు వాడేలా రైతులకు అవగాహన కల్పించడం ద్వారా అధికారులు వారిని ప్రోత్సహించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, జిల్లా పరిశ్రమల మేనేజర్ నరసింహారెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేరడిగొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా - ఏలేటి రాజశేఖర్ రెడ్డి



**నేరడిగొండ మే 14( ప్రజా జ్యోతి ):**తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) పార్టీ సంస్థాగత బలోపేతానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా బోథ్ నియోజకవర్గ పరిధిలోని నేరడిగొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఏలేటి రాజశేఖర్ రెడ్డిని నియమిస్తూ టీపీసీసీ ఉత్తర్వులు జారీ చేసింది.జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ నరేష్ జాదవ్ సంప్రదింపుల మేరకు, టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ ఈ నియామకాన్ని ఖరారు చేస్తూ ఉత్తర్వులపై సంతకం చేశారు. పార్టీ సిద్ధాంతాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లాలని, కార్యకర్తలను సమన్వయం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా అధిష్ఠానం నూతన అధ్యక్షుడిని ఆదేశించింది. ఏలేటి రాజశేఖర్ రెడ్డి నియామకం పట్ల మండలంలోని కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేశారు. ఆయన అనుభవం పార్టీ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని పేర్కొంటూ పలువురు నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నిర్మల్ మున్సిపాలిటీ ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**




**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే 14 ,( ప్రజాజ్యోతి ).**నిర్మల్ మున్సిపాలిటీ ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, నిర్మల్ మునిసిపాలిటీకి సంబంధించి పలు అంశాలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణంలో ప్రతిరోజు మెరుగైన పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అన్నారు. ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న వాన కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఎక్కడ కూడా నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. త్రాగునీరు నిల్వ ఉంచే నీటి ట్యాంకులను శుభ్రపరచాలని చెప్పారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా త్రాగునీరు అందించాలని వివరించారు. పట్టణంలో పచ్చదనం పెంపుపై దృష్టి సారించాలని తెలిపారు. పెండింగ్ పన్నుల వసూలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పట్టణ ఆదాయం పెంపుపై దృష్టి పెట్టాలని చెప్పారు. పట్టణ ప్రజలకు ఇబ్బందులు కలిగితే వెంటనే స్పందించి, ఆ సమస్యలు తొలగించాలని అన్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రవి బాబు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సోనాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా గాజుల పోతన్న నియామకం



**సోనాల, మే 14 :** (ప్రజాజ్యోతి)బుధవారం రోజున డిసిసి జిల్లా శాఖ ద్వారా సోనాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన గాజుల పోతన్న తన మీద నమ్మకం తోటి సోనాల మండల అధ్యక్షులుగా నియమించినందుకు జిల్లా అధ్యక్షులు నరేష్ జాదవ్ గారికి,ఆదిలాబాద్ జిల్లా నాయకులు ఏలేటి అశ్విన్ రెడ్డి గారికి మరియు రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియ చేశారు. మరియు తన పై నమ్మకంతో మండల అధ్యక్షుడిగా నియమించినందుకు, నిష్పక్షపాతంగా అందరినీ కలుపుకొనిపోతూ, పార్టీకి విధేయుడిగా ఉంటూ సోనాల మండల్లో కాంగ్రెస్ పార్టీ ని మరింత బలోపేతం అయ్యేలా కృషి చేస్తూ, రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను సోనాల మండలం లో ఎగురవేస్తామని తెలియచేశారు.

## జిల్లా వ్యాప్తంగా వరి కొనుగోలు కేంద్రాల వద్ద గంజా గస్తీ నిర్వహించిన నిర్మల్ పోలీసులు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే 14 ,( ప్రజాజ్యోతి ).** జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలన, ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధుల్లో ఈరోజు "గంజా గస్తీ"కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల నుండి హోం గార్డు వరకు ప్రతి ఒక్క పోలీస్ అధికారి, సిబ్బంది తమ తమ పోలీసు స్టేషన్ పరిధిలోని వరి కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న రైతులకు, గ్రామాల్లోని ప్రజలు, మహిళలు, యువత, ఉపాధి హామీ కార్మికులకు గంజాయి, గుడుంబా, ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు.భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్ మాటేగాం వద్ద గల వరి గోదాం వద్ద రైతులకు అవగాహన కల్పించారు.అదేవిధంగా సైబర్ నేరాలు, మైనర్ డ్రైవింగ్, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాల పాటింపు గురించి ప్రజలకు వివరించారు. గ్రామాల్లో ఎవరైనా గంజాయి విక్రయాలు, అక్రమ మద్యం తయారీ లేదా అనుమానాస్పద కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.ఈ అవగాహన కార్యక్రమాల్లో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్, నిర్మల్ డిఎస్పీ శ్రీనివాస్, భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్, ఇన్స్పెక్టర్లు , ఎస్ఐ లు,జిల్లా లోని మిగిలిన పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు, నిషేధిత గడ్డి మందు పై పటిష్ట చర్యలు

**బక్రీద్ సందర్భంగా చెక్పోస్ట్ లో అప్రమత్తంగా ఉండాలి గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలి**
**వర్టికల్స్ విధానం ప్రకారం అ మలు చేయాలని సూచించారు రౌడీ షీటర్స్, సస్పెక్ట్ సీటర్స్ పై నిఘ కొనసాగించాలి**
**జిల్లా వ్యాప్తంగా సిసిటివి కెమె రాలు ఏర్పాటుకు ప్రజలను ప్రోత్సహించాలి కేసుల దర్యాప్తు, పురోగతి, విచారణ, శిక్షణ శాతం పై సమగ్ర సమీక్ష**
**నెలవారీ నేర సమీక్ష సమావే శం నిర్వహణ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**



**ఆదిలాబాద్ బ్యూరో, మే 14, (ప్రజా జ్యోతి)** నకిలీ విత్తనాలు నిషేధిత గడ్డి మందు పై పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ స్పష్టం చేశారు. బక్రీద్ సందర్భంగా చెక్పోస్టుల్లో అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు గంజాయి మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వర్టికల్ విధానం ప్రకారం అమలు చేయాలని ఆయన సూచించారు జిల్లా వ్యాప్తంగా సిసిటివి కెమెరాలు ఏర్పాటుకు ప్రజలను ప్రోత్స హించాలని రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్ పై నిఘా కొన సాగించాలని అన్నారు. కేసుల దర్యాప్తు పు రోగతి, విచారణ, శిక్షణ శాతం పై సమగ్ర సమీక్ష నిర్వహించారు. గురువారం స్థానిక పోలీస్ ఏఆర్ హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ సిబ్బంది అందరితో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా నమోదైన నేరాలపై స మగ్రంగా సమీక్ష చేపట్టి, శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకోవ లసిన చర్యలపై అధికారులకు జిల్లా ఎస్పీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఉన్న అండర్ ఇన్వెస్టిగేషన్ ఉన్న ప్రతి ఒక్క కేసు పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించారు. కేసులలో తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు న్యాయం చేసే విధంగా దర్యాప్తును కొనసాగించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న 7 వర్టికల్స్ డయల్ హం డ్రెడ్, ఇన్వెస్టిగేషన్, కోర్ట్, సెక్షన్ ఇంచార్జ్, రికార్డ్స్, క్యూఆర్ కోడ్, రిసెప్షన్ లాంటి వర్టికల్స్ ను పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. నకిలీ విత్తనాలు, నిషేధిత గడ్డి మందుల విక్రయాలపై కఠినంగా పర్యవేక్షణ కొనసాగించాలని, రైతులను మోసం చేసే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పో లీస్ స్టేషన్లలో సిబ్బంది పని తీరు మెరుగుపడేలా ఎస్హెచ్ఓలు పర్యవేక్షణ పెంచాలని, ప్రతి ఒక్కరికీ సమాన విధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లపై నిరంతర నిఘా కొనసాగిస్తూ, నేరాలని యంత్రణ లో కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాత్రి సమయాల్లో గస్తీ మరింత బలోపేతం చేసి, అసాంఘిక కా ర్యకలాపాలు, గ్యాంబ్లింగ్ వంటి చట్టవిరుద్ధ చర్యలను, నేరా లను, ఆర్థిక నేరాలను అడ్డుకునేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లలో సిసిటిఎన్ఎస్, సిడిఓ, డయల్-100, బ్లూ కోర్ట్, స్టేషన్ రైటర్, రికార్డులు పెండింగ్స్ లేకుండా సమయాను కూలంగానవీకరించాలన్నారు. నేరస్తుల ఫింగర్ ప్రింట్లను సేక రించి ఆన్లైన్‌లో నమోదు చేయడం ద్వారా కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని సూచించారు. గ్రామాల్లో సిసిటివి కెమెరాల ఏర్పాటు కోసం ప్రజలను ప్రోత్సహిస్తూ, వాటి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈస మావేశంలో అదనపు ఎస్పీ బి. సురేందర్ రావు ఓఎస్డీ, ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే ఐపీఎస్, శిక్షణ ఐపీఎస్ రాహుల్ కాంత్, డీఎస్పీలు పో తారం శ్రీనివాస్, ఎల్. జీవన్ రెడ్డి, కమతం ఇంద్రవర్ధన్, సిఐ లు, ఆర్ ఐ లు, ఎస్ఐలు, డి సి ఆర్ బి, ఎన్ఐబి, ఐటి కోర్, పోలీసు కార్యాలయ సిబ్బంది, జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నా రు.

# ఆదిలాబాద్ మున్సిపాల్ కు రావాల్సిన సీసీఐ బకాయిలు వెంటనే వసూలు చేయాలి

## మున్సిపల్ కార్యాలయం ముందు సీసీఐ సాధన కమిటీ ధర్నా




**ఆదిలాబాద్ బ్యూరో, మే 14, (ప్రజా జ్యోతి)** అదిలాబాద్ మున్సిపల్ కు రావలసిన సిసిఐ బకాయిలు వెంటనే వసూలు చేయాలని సిసిఐ సాధన కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. సి మెంట్ కార్పొరేషన్ అఫ్ ఇండియా (సీసీఐ ) ఆదిలాబాద్ మున్సిపాల్ కు పన్ను బకాయిలు 4,44,78,083 (నాలుగు కోట్ల నలబై నాలుగు లక్షల డెబ్బై ఎనిమిది వేల ఎన బై మూడు రూపాయలు వెంటనే రికవరీ చేయాలనీ డిమాండ్ చేస్తూ సీసీఐ సాధన కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మున్సిప ల్ కార్యాలయం ముందు ధ ర్నా నిర్వహించారు. ఈ సంద ర్బంగా సీసీఐ సాధన కమిటీ క న్వీనర్ దర్శనాల మల్లేష్ , కో కన్వీనర్ కొండా రమేష్ లు మాట్లాడుతూ బీజేపీ ప్రభు త్వం సీసీఐ నీ అమ్ముకునేకు ట్రకు తెరలేపిందని అన్నారు. అందులో భాగమే మొదట తుక్కుకింద అమ్మే ప్రయత్నం చేసిందని విమర్శించారు. ఎ న్నికల సమయంలో సీసీఐ నీ తెరిపిస్తామని ఇచ్చిన హామీని తుంగలో తొక్కిందన్నారు. ఆదిలాబాద్ మున్సిపాలిటీకి సిమెంట్ పరిశ్రమ బకాయి పడి వుంటే మున్సిపల్ ఎక్స్ అఫి షియో సభ్యులుగా ఉన్న బీజే పీ ఎమ్మెల్యే బకా యిలను ఎందుకు వసూలు చేయడం లేదని ప్రశ్నించారు . మున్సిప ల్ పాలకవర్గం బకాయిల వసూలు కోసం కఠిన చర్యలు తీసుకోవాల ని సీసీఐ యాజ మాన్యం స్పందించక పోతే సీసీఐ ఆస్తులు జప్తు చేయాలనీ, అప్పటి వరకు డిస్మెంటల్ పనులు నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీసీఐ సాధన కమిటీ కోకన్వీనర్ వెంకట్ నారాయణ దాసరి రమేష్ ఈశ్వర్ దాస్ నాయకులు లోకరీ పోశెట్టి ,బండి దత్తాత్రి సాజిదుద్దిన్, ఆర్. అన్నొ మొల్ల కిరణ్ ఆర్ మంజుల, బొజ్జ ఆశన్న అరఫా బేగం, రఘు వంశీ సలీమ్ పాషా ముత్యాల రమేష్ ,కలీం తదిత రులు పాల్గొన్నారు.

# మిత్రుని నూతన గృహ ప్రవేశానికి హాజరైన నిర్మల్ డిసిసి వైస్ చైర్మన్ రాజూర సత్యం



**లక్ష్మణచాంద, మే 14 (ప్రజా జ్యోతి)** లక్ష్మణ చాంద మండల కేంద్రంలో గురువారం రోజున వారి చిన్ననాటి స్నేహితుడు మారుపాక సాయన్న, అనీల వీరి నూతన గృహప్రవేశానికి ఖానాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ మరియు 11వ వార్డు కౌన్సిలర్, నిర్మల్ డిసిసి ఉపాధ్యక్షులు రాజూర సత్యం హాజరైనారు. వారి చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి శు భాకాంక్షలు తెలిపారు. చిన్ననాటి స్నేహితులతో కలిసి వారికి మెమొంటోను అందజేసి వారి కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అందరు స్నేహితులు కలుసుకొని వారి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుని ఆనందించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు ఎస్ డి సయ్యద్, జోగు శ్రీనివాస్, నరేందర్, నర్సయ్య, ప్రభాకర్, మెరుగు శ్రీనివాస్, మురళి, గోవర్ధన్, రాజారెడ్డి, సరోజిని, సంతోషి, వనజ ఉన్నారు.

# తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా నేరడిగొండ జెడ్పీ హైస్కూల్ ఎంపిక.



**నేరడిగొండ, మే 14 (ప్రజాజ్యోతి):**నేరడిగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం 'విద్యావారోత్సవాలు - బడిబాట - పి.టి.ఏం' కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ ఏలేటి నీలిమ రవీందర్ రెడ్డి పాఠశాల అభివృద్ధి గురించి మాట్లాడారు. సర్పంచ్ మాట్లాడుతూ.. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల 'తెలంగాణ పబ్లిక్ స్కూల్'లిలిగా ఎంపిక కావడం గర్వకారణమని పేర్కొన్నారు. నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఉచితంగా, నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. అనంతరం గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహిస్తూ, ఇంటింటికీ వెళ్లి కరపత్రాల ద్వారా ప్రభుత్వ పాఠశాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఇద్దరు విద్యార్థులను 6వ తరగతిలో చేర్పించారు. పదో తరగతి ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఎస్. నేహా, పి. హేమలత, పి. సాహితి, సిద్ధార్థ లను సర్పంచ్ మరియు పాఠశాల సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. వీరు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఏపీసీ చైర్మన్ గంగామణి, వార్డు మెంబర్ సాబ్లే కవిత సంతోష్ సింగ్, ఉప సర్పంచ్ గోతి గులాబ్ సింగ్, ప్రధానోపాధ్యాయురాలు పద్మ, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గిరిజన తండాలకు మహర్దశ

రోడ్ల నిర్మాణానికి 15.25 కోట్ల నిధులు మంజూరు

ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



**ఆదిలాబాద్ బ్యూరో, మే 14 (ప్రజా జ్యోతి)** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ముధోల్ అసెంబ్లీ నియోజక వర్గంలో పలు గిరిజన తండా ల్లో బి. టి. రోడ్లనిర్మాణానికి 15.25 కోట్ల రూపాయలని ధులు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ తెలిపారు. గురువారం ఎస్. ఎస్. జిన్నింగ్ ఫ్యాక్టరీలోని ఆయన నివాసంలో మాట్లాడారు. తండాలు వెలిసిన ప్పటినుండి బి. టి. రోడ్లు లేక గిరిజన ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడ్డారని, ప్రజల సమ స్యలను దృష్టిలో ఉంచుకొని 14.20 కిలోమీటర్లు, పొడవు నా తండాలు కలుపుతూ 7 రోడ్ల నిర్మాణం చేపట్ట నున్నా మన్నారు..జి. వో. నెంబర్ 65 ప్రకారం ఐ. టి. డి. ఎ. ద్వారా ప్రభుత్వం పాలన పరమైన అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. నర్సాపూర్ మండలంలో నందన్ టు నందన్ తండా రోడుకు కోటి రూపాయలు, బామ్నిటు బామ్ని తాండ రోడ్ కు 2కోట్ల రూపాయలు, కుబీర్ మండలంలో నిగ్వటు పల్సి తండాకు 7 కోట్ల రూపాయలు, చాతటు చాత తండా 1కోటి 25 లక్షల రూపాయలు, కుంటాల మండలంలో దౌనెల్లి టు గంపూర్ తండా కు కోటి రూపాయలు, అంబకంటి టు హనుమాన్ తండా రోడ్ వంతెన నిర్మాణానికి 30 లక్షలు, మెదన్ పూర్ టు మహాదేవ్ తండాకు 2కోట్ల 70 లక్షల రూపాయల నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, గిరిజన శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావ్ కు కృతజ్ఞతలు చెప్పారు.

## రాచాపూర్ లో వరి ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని రైతుల రాస్తారోకో

ఎమ్మార్వో సరిత సర్ది చెప్పడం తో ముగిసిన ధర్నా



**లక్ష్మణచాంద, మే 14 (ప్రజా జ్యోతి)**మండలంలోని రాచాపూర్ గ్రామంలో గురువారం రోజున రైతులు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలను నిర్వహించారు. వడ్యాల్ శివారులోని అనుబంధ గ్రామమైన రాచాపూర్ లో వరి సాగు విస్తీర్ణం 1526 ఎకరాలు సాగు చేయగా 1276 మంది రైతులు దొడ్డు రకం వరి సాగు చేస్తూ ఉంటారు. మండలంలోని రెండవ స్థానంలో రాచాపూర్ గ్రామం ఉంటుంది. ఈ గ్రామానికి ఒకటే ఐకెపి సెంటర్ ఉండటంవల్ల తీవ్ర ఇబ్బందులకు రైతులు గురవుతున్నారు. ప్రతి సీజన్లో ఈ గ్రామం నుండి 70 నుండి 80 లారీల వరకు ధాన్యం తరలించడం జరుగుతుంది.ఈ క్రమంలో గత మే ఒకటో తారీఖున ప్రారంభమైన ఈ ఐకెపి సెంటర్ నుండి కేవలం ఐదు లారీలు మాత్రమే వెళ్లడం విశేషం. 15 రోజుల నుండి ప్రారంభమైన కూడా ఇప్పటివరకు ఐదువేల గన్నీలు మాత్రమే రావడం మరియు దానికి సరిపడా లారీలు కూడా రాకపోవడం విశేషం. దాని గురించి వరి ధాన్యాన్ని కూడా వెంట వెంటనే కొనుగోలు చేయాలని పెద్ద ఎత్తున రైతులు ధర్నా చేయడం జరిగింది. రైతుల డిమాండ్ జై జవాన్ జై కిసాన్ అంటూ రైతు లేనిదే రాజ్యం లేదు. వరి ధాన్యం కొనుగోలు వెంట వెంటనే కావాలంటూ అధికారులను రైతుల ప్రశ్నించడం జరిగింది. ఈ ధర్నా వద్దకు స్థానిక ఎమ్మార్వో సరిత వచ్చి అడిషనల్ గా మరో సెంటర్లు ఏర్పాటు చేస్తామని, హమాలీల కొరత లేకుండా మరియు లారీలు కూడా వెంట వెంట పంపిస్తామని చెప్పడంతో ఎట్టకేలకే ముగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవర్ధన్ రెడ్డి, లక్ష్మణ చందా ఎస్సై శ్రావణి, సోన్ ఎస్సై గోపి, డిప్యూటీ తాసిల్దార్ బాబు సింగ్ రాథోడ్ మరియు రెవెన్యూ అధికారులు, పోలీస్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి తో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



**లక్ష్మణ చాంద, 14 (ప్రజా జ్యోతి)** నేడు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మండల కేంద్రంలో 1: 30 నిమిష ముల కు మండలానికి చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను స్థానిక రైతు వేదికలో పంపిణీ చేస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు మండల కేంద్రంలో గల కేజీబీవీ పాఠశాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారని బిజెపి నాయకులు అడ్వాల రమేష్ తెలియజేశారు.

# ఇంద్రవెల్లి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా విద్యా వారోత్సవాలు





## హాజరైన కలెక్టర్ రాజర్షి షా

**ఇంద్రవెల్లి, మే 14, (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచి బలోపే తం చేయడమే ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణా ళిక విద్యా వారోత్సవాలలో భాగంగా గురువారం ఇంద్రవె ల్లి మండల కేంద్రంలోని పిఎం శ్రీ జడ్పీ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వ సమగ్ర శి క్షా అభియాన్ ఆధ్వర్యంలో ని ర్వహించిన 'ప్రొఫెసర్ జయశం కర్ బడి బాట' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హా జరై, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రా రంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడు తూ ప్రభుత్వ పాఠశాలల్లో వి ద్యా ప్రమాణాలను పెంచి వా టిని బలోపేతం చేయడమే ప్ర భుత్వం ప్రధాన లక్ష్యమని స్ప ష్టం చేశారు. గత ఏడాది పద వ తరగతి ఫలితాల్లో ఇంద్రవె ల్లి పాఠశాల విద్యార్థులు చూ పిన ప్రతిభపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. మొత్తం 271 మంది విద్యార్థులకు గాను 270 మంది ఉత్తీర్ణత సాధించ డం గొప్ప విషయమని, ఈ అ ద్భుత ఘనత సాధించిన ఉ పాధ్యాయ బృందాన్ని, విద్యా ర్థుల తల్లిదండ్రులను ప్రత్యేకం గా అభినందించారు. ప్రస్తుతం ఉన్న 64 శాతం హాజరును ఈ విద్యా సంవత్సరం మొదటి వారం నుంచే కనీసం 75 శా తానికి పెంచాలని ఉపాధ్యా యులను, స్థానిక ప్రజా ప్రతి ని ధులను కోరారు. ఎండలు, వ ర్షాలు వంటి కారణాలతో వి ద్యార్థులు బడికి దూరం కాకూ డదని, ప్రతి రోజూ విద్యార్థు లు బడికి వచ్చేలా ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు సమ న్వయంతో కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా మా రుమూల గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, అవసరమై తే ఉపాధ్యాయులు స్వయం గా క్షేత్రస్థాయిలోకి వెళ్లి తల్లి దండ్రులను ప్రోత్సహించాలని స్పష్టం చేశారు. విద్యార్థుల ఉ జ్వల భవిష్యత్తు కోసం ఆంగ్ల భాషా ప్రావీణ్యం ఎంతో అవస రమని పేర్కొన్నారు. ఇంద్రవె ల్లి పాఠశాల ఇంగ్లీష్ మీడియం కావడంతో, విద్యార్థులు తమ కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచు కోవాలని, నిత్యం ఆంగ్ల వార్తా పత్రికలు చదివే అలవాటు చే సుకోవాలని హితవు పలికా రు. సరైన చదువు ఉంటేనే వి ద్యార్థులు సివిల్ సర్వీసెస్, గ్రూప్స్ వంటి ఉన్నతస్థాయి ఉద్యోగాలను సాధించగలరని వివరించారు.అనంతరం ప్రతి భ కనబరిచిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను సన్మా నించి, వారికి బహుమతుల ను అందజేశారు. ఈ కార్యక్ర మంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఎంపిడి ఓ జీవన్, ఎమ్మార్వో ప్రవీణ్, సర్పంచ్ రాథోడ్ మోహన్ సిం గ్, మార్కెట్ చైర్మన్ ఉత్తమ్, ప్రధానోపాధ్యాయులు రవీంద ర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పా ల్గొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లాలో జొన్న పంటను ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేసేందుకు కృషి

**ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్**



**ఆదిలాబాద్ బ్యూరో, మే 14, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాలో రైతులు పండించిన జొన్న పంటనుపూ ర్తిగా నూటికి నూరు శాతం ప్ర భుత్వమే కొనుగోలు చేసేవి ధంగా కృషి చేస్తున్నానని ఆది లాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు.గురువారం సాత్నాల మండలం కాన్పు మే డిగూడ రైతు వేదికలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మె ల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు అనేక కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి జొన్నలు కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. త్వరలో ఖరీఫ్ వ్యవసాయ పనులు ప్రారంభం కానున్నాయన్నారు. రైతుల్లో ఒక ఆత్రుత ఉందని, ఎక్కడ ప్రభుత్వం జొన్న పంటను కొనుగోలు నిలిపేస్తుందే మో అనే ఆత్రుత కారణంగా మార్కెట్ యార్డ్ లలో రద్దీ ఏ ర్పడి గందరగోళం నెలకొందన్నారు. ఈ విషయాన్ని దృష్టి లో ఉంచుకొని మరిన్ని కొను గోలు కేంద్రాలను ఏర్పాటు చేసే విధంగా ఆలోచిస్తున్నామని తెలిపారు. జొన్న పంట కోటను పెంచాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. కార్యక్రమం లో మార్కెట్ చైర్మన్ రైతులు నాయకులు పాల్గొన్నారు.

## ఇచ్చోడ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఆసిఫ్ ఖాన్



**ఇచ్చోడ, మే 14, (ప్రజా జ్యోతి)** ఆదిలా బాద్ జిల్లా ఇచ్చోడ మండల కాంగ్రెస్ కమిటీ అధ్య క్షుడుగా ఆసిఫ్ ఖాన్ ను నియ మించారు. ఈ మేరకు గురువారం పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పార్టీ మండల అధ్యక్షుల ను ఖరారు చే స్తూ జాబితా విడుదల చేశారు. డిసిసి అధ్యక్షుడు నరేష్ జాదవ్ సూచనల మేర కు ఇచ్చోడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డుగా ఆసిఫ్ ఖాన్ ను నియమిస్తూ ఆదే శాలు జారీ చేశారు. ఆసిఫ్ ఖాన్ ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మండలంలోని బోరిగామ గ్రామ పంచాయతీ సర్పంచ్గా ఎన్నిక య్యారు. అనంతరం ఆయన జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు గా ఎన్నికయ్యారు. తాజాగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుగా నియమిస్తూ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్టీ అధిష్టానం నమ్మకంతో మండల పార్టీ బాధ్యతలు అప్పగించి నందుకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పార్టీ ని మరింత పటిష్టంగా తీర్చిదిద్ది రానున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తానని అన్నారు. ఈ పదవి బాధ్యతలు అప్పగించి నందుకు జిల్లా అధ్యక్షుడు నరేష్ జాదవ్ కు బోథ్ నియోజక వర్గం ఇంచార్జీ ఆదే గజేందర్ కు ఇతర నాయకులకు కృత జ్ఞతలు తెలిపారు.

# బజార్ హత్నూర్ కాంగ్రెస్‌లో నూతన నాయకత్వం

**మండల కన్వీనర్‌గా కళ్లెం విట్టల్‌కు బాధ్యతలు**

**బజార్హత్నూర్ మే 14,(ప్రజా జ్యోతి)** బజార్ హత్నూర్ మండల కాంగ్రెస్ పార్టీలో నూతన ఉత్సాహం నెలకొంది. మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్‌గా కళ్లెం విట్టల్ నియామకం కావడంతో పార్టీ శ్రేణుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేసిన నాయకుడికి బాధ్యతలు అప్పగించడం పట్ల కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కళ్లెం విట్టల్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమమే తన రాజకీయ ప్రయాణానికి మూల స్ఫూర్తి అని పేర్కొన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ, యువత మరియు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, కాంగ్రెస్ పార్టీని ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా కృషి చేస్తానని తెలిపారు.రానున్న రోజుల్లో మండలంలో పార్టీ కార్యకలాపాలను విస్తృత స్థాయిలో



చేపట్టి, ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరిచే విధంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కళ్లెం విట్టల్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో బజార్ హత్నూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# జొన్నల కొనుగోలు వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, మే 14, (ప్రజా జ్యోతి)** జిల్లాలో రైతులు పండించిన జొన్న పంటను త్వరితగతిన కొనుగోలు చేసి, రైతులకు ఎ లాంటి ఇబ్బందులు కలగకుం డా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికా రులను ఆదేశించారు. గురు వారం క్యాంపు కార్యాలయం లో మార్కెటింగ్, మార్క్‌ఫెడ్, వ్యవసాయ, రవాణా శాఖల అధికారులతో కలిసి జొన్నల కొనుగోలుపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ, జిల్లాలో జొన్న పంటను త్వరితగతిన కొనుగోలు చేసి, రైతులకు కేంద్రాల వద్ద తాగు నీరు, నీడ వంటి కనీస వసతు లు కల్పించడంతో పాటు అ న్ని ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. జొ న్నల రవాణా ప్రక్రియలో ఎ లాంటి ఆటంకాలు రాకుండా వాహనాల లభ్యతను నిరంత రం పర్యవేక్షించాలని, హమా లీల కొరత లేకుండా ముంద స్తు ప్రణాళికలు సిద్ధం చేసుకో వాలని అధికారులకు సూచిం చారు.రైతులు విక్రయించిన పంటకు సంబంధించిన చెల్లిం పులు సకాలంలో జరిగేలా చూడాలని, కొనుగోలు ప్రక్రియ ను పారదర్శకంగా, వేగవంతం గా నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం



చేశారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు ప్రభుత్వం పై మరింత విశ్వాసం కల్పిం చాలని పేర్కొన్నారు. అంతకు ముందు అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు ఆదిలాబాద్ మార్కెట్ యార్డును సందర్శిం చి అక్కడి ఏర్పాట్లను పరిశీ లించారు. స్టాక్ పాయింట్లు, తూకం యంత్రాల పనితీరును తనిఖీ చేసి రైతులకు ఇబ్బం దులు కలగకుండా అవసర మైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశం, పరిశీలనలో జిల్లా మార్కెటింగ్ అధికారి గ జానంద్, మార్క్‌ఫెడ్ డీఎం మహేష్ కుమార్, జిల్లా వ్యవ సాయ అధికారి శ్రీధర్ స్వామి, రవాణా శాఖ అధికారి శ్రీనివా స్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ విద్యార్థులకు వరం

**కలెక్టర్ రాజర్షి షా చొరవతో వి ద్యా సంస్థల మధ్య కీలక ఒ ప్పందం**

**ఆదిలాబాద్ బ్యూరో, మే 14, (ప్రజా జ్యోతి)**ఆదిలాబాద్ జిల్లాలో విద్యా ప్రమాణాలను మెరుగు పర చ డమే కాకుండా, విద్యార్థులను వృత్తిపరంగా తీర్చిదిద్దే లక్ష్యం తో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఒ క కీలక అడుగు వేశారు. ప్రభు త్వ సైన్స్ డిగ్రీ కళాశాల, రిమ్స్ నర్సింగ్ కళాశాల మధ్య వి ద్యా ఒప్పందం కుదిరేలా చేసి, జిల్లాలోని బి.ఎస్.సి హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ (ఏఈడిపి ) వి ద్యార్థులకు మెరుగైన శిక్షణ మార్గాలను సుగమం చేశారు. గురువారం కలెక్టర్ క్యాంపు కా ర్యాలయంలో ప్రభుత్వ నర్సిం గ్ కళాశాల ప్రిన్సిపాల్ అనిత, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సంగీ త కలెక్టర్ ను కలిసి ఈ ఒప్పం దానికి సంబంధించిన పూర్తి వి వరాలను సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ, కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, విద్యార్థు లకు ఆచరణాత్మక అవగాహ న కల్పించడం కోసమే ఈ వి ద్యా సహకారాన్ని ప్రోత్సహిస్తు న్నట్లు



తెలిపారు. రిమ్స్ నర్సింగ్ కళాశాలలోని అనుభవజ్ఞు లైన అధ్యాపకుల పర్యవేక్షణ లో శిక్షణ పొందడం వల్ల వి ద్యార్థులకు వైద్య రంగంపై పూ ర్తిస్థాయి పట్టు లభిస్తుందని ఆ శాభావం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం ప్రకారం, సైన్స్ కళా శాల విద్యార్థులు రిమ్స్ నర్సిం గ్ కళాశాలలోని అత్యాధునిక వనరులను, నిపుణులైన ఫ్యా కల్టీ సేవలను వినియోగించు కోవచ్చని, దీనివల్ల విద్యార్థు లలో వృత్తిపరమైన నైపుణ్యా లు పెరగడమే కాకుండా, భవి ష్యత్తులో హెల్త్‌కేర్ రంగంలో వారు మెరుగైన ఉపాధి అవ కాశాలను పొందడానికి అవ కాశం ఉంటుందన్నారు.

## రూ. 1. 72 కోట్లతో సిరికొండ కే జీ బీవీ కి మరమ్మతులు

**సిరికొండ, మే 14, (ప్రజా జ్యోతి)** బాలికల విద్యా బివృద్ధి కోసం ఏర్పాటు చేసిన కెజి బివి లను మరింత మెరుగు పరచడానికి, అభివృద్ధి చేయడానికి కృషి చేసే బాధ్యతను తాము తీసు కుంటామని, వాటిని సద్వినియోగం చేసుకుని మంచిగా చదువుకొని ఉన్నతులుగా రాణించే బాధ్యతలు మీరు తీసు కోవాలని బోథ్ ఎమ్మెల్యే అని ల్ జాదవ్ విద్యార్థినీ లకు సూ చించారు. సిరికొండ మండల కేంద్రములో ఉన్న కెజిబివి పా ఠశాలలో పలు అభివృద్ధి ప నులకు రూ 1.72 కోట్లు నిధు లు మంజూరు అయినట్లు ఆ యన తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళి కలో భాగంగా గురువారం సిరికొండ మండల కేంద్రంలో గల కేజీబీవీ పాఠశాలలో నిర్వహించిన అభివృ ద్ధి పనుల కు భూమిపూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి రూ. 1 కోటి 72 లక్ష లతో మరమ్మతుల పను లకు భూమి పూజ చేసి ప్రారంభిం చారు. పాఠశాలలో నూత నంగా ఏర్పాటు చేసిన ఆర్వో వా టర్ ప్లాంట్ ను సైతం ఎమ్మెల్యే ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ పాఠశా లను అన్ని రకాలుగా అభివృ ద్ధి చేస్తానని, పిల్లలు మంచి బోధన పొంది ఉన్నత స్థాయిలకు చేరాలని ఆకాంక్షించారు. ఈ సంద ర్భంగా పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణత శాతాన్ని సాధించిన విద్యార్థి నీలను అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు.

## రద్దీ ప్రదేశాల్లో పార్కింగ్ సమస్యలకు వినూత్న పరిష్కారం చూపించే



**మే 14 సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో రద్దీ ప్రదేశాలు పార్కింగ్ సమస్యలకు పరిష్కారం చూపించే పార్కింగ్ మేనేజ్మెంట్ క్రౌడేడ్ ప్లేసెస్ అనే డిజైన్ ను రూపొందించి ఆవిష్క రించడానికి కృషి చేసిన విద్యార్థిని అల్స మమత కు సహకరించిన జిల్లా సైన్స్ అధికారి కాటుకం మధు కర్,ఉపాధ్యాయు లు మౌల్కర్ కేశవ్,లకు అభినందించిన జిల్లా అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్ అనంతరం విద్యార్థిని అల్స మమత ఘనంగా సన్మానించారు. జిల్లా అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్ మాట్లాడుతూ.... రద్దీ ప్రదేశాల్లో పార్కింగ్ సమస్యలకు వినూత్న పరిష్కారం చూపించే పార్కింగ్ మేనేజ్మెంట్ క్రౌడేడ్ ప్లేసెస్ అనే డిజైన్ కు భారత ప్రభుత్వం పెటెంట్ కార్యాలయం నుండి అధికారిక నమోదు లభించడం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాకు గర్వకారణమైన ఘనత దక్కడం అభినందనీయ మని అన్నారు. దీనికి సంబంధించిన జనవరి 5 తేదీ రోజున రిజిస్ట్రేషన్ నంబర్: 4862679001 నమోదు చేయబడుటడం జరిగిందని అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మట్ తెలిపారు. జిల్లాలో విద్యార్థులకు, యువతకు ఇది ప్రేరణగా నిలుస్తుంద ని అభిప్రాయపడ్డారు. గ్రామీణ ప్రాంతాల నుంచి జాతీయస్థాయిలో గుర్తిం పు పొందడం గొప్ప విశేష మని తెలిపారు. అదేవిధం గా నో పార్కింగ్ ప్రదేశాల లో పార్కింగ్ చేస్తే అధికారులకు సమాచారం ఇచ్చే డిజైన్ రూపొందిం చాలని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ యువరాజ్ మార్మాట్ దీనిని ఆవిష్కరించిన విద్యార్థిని అల్స మమత కు కలెక్టరేట్ సమీకృత కార్యాలయ భవనంలోని తన చంబార్ లో ఘనంగా సన్మానించారు. సహకరించిన జిల్లా సైన్స్ అధికారి కాటుక మధుకర్, టీచర్ మౌల్కర్ కేశవ్ అభినం దించారు. ఈ సందర్భంగా దీనిని ఆవిష్కరించిన విద్యార్థిని అల్స మమత మాట్లాడుతూ.... రద్దీ ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్ నిర్వహణను సులభతరం చేయడంలో ఈ డిజైన్ ఉపయోగ పడనుందని మమత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి లలిత పాల్గొన్నారు.

## రాయి గూడ ఆశ్రమ పాఠశాల లో 13.50 లక్షలతో సైన్స్ ల్యాబ్

**ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**




**సిరికొండ, మే 14,( ప్రజా జ్యోతి)** సిరికొండ మండలంలోని రా యిగూడ ఆశ్రమ పాఠశాలలో రూ. 13.50 లక్షలతో నూత నంగా నిర్మించిన సైన్స్ ల్యాబ్ ను గురువారం రాష్ట్ర ఎస్సి, ఎ స్టీ, కమిషన్ సభ్యురాలుకు స్రం నీలాదేవి తో కలిసి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఈ ఓ గోడం చందన్, స్థానిక సర్పంచ్ పెందూ ర్ లక్ష్మణ్ రావు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, గ్రామ పటెల్ పంద్రం హన్మం త్ రావు, పొన్న సర్పంచ్ సూర్యకాంత్, మాజీ సర్పంచ్ పెంటన్న, మాజీ సర్పంచ్ జుగ్నక్ కృష్ణ, సిడాం మాధన్, మాజీ సర్పంచ్‌లు సొంపల్లి సూర్యకాంత్, హిరాపూర్ మాజీ సర్పంచ్ శ్రీహరి, జంగు బాపు, అమృత్ రావు, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## గిరిజనుల సంక్షేమ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ -ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారి మంద మకరందు**



**ఆదిలాబాద్ బ్యూరో,మే 14, (ప్రజా జ్యోతి)** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరి జనుల సంక్షేమం, అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ -ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారి మంద మకరందు అన్నారు. గురువారం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ- ఉట్నూర్ పరిధిలోని ఆదిలాబాద్ రూరల్ మండలం బుర్కి, మాంగ్లి గ్రా మాలను సందర్శించి స్థానిక ప్రజల సమస్యలను తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ప్రా జెక్టు అధికారి మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమ, అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. ఆదివాసి గిరిజన ప్రాంతాలలో విద్య, వైద్య సదుపాయాలను మెరుగుపరుస్తూ గిరిజన విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాల లలో సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. గిరిజన ప్రాంతాలలో వైద్య సదుపాయాలను అందుబాటులో ఉంచే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల ద్వారా వైద్య సేవలు అందించడంతో పాటు, మారుమూల ప్రాంతా లలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి గిరిజనులకు వైద్య సేవ లు అందించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైనగిరి జనులకు ప్రధానమంత్రి జన్ మన్, జుగా పథకాలను అమ లు చేయడంతో పాటు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, ఇంది రమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇం డ్లు మంజూరు చేయడం జరు గుతుందని తెలిపారు. ప్రభు త్వం చేపట్టిన ప్రజా పాలన ప్ర గతి ప్రణాళిక 99 రోజుల కా ర్యచరణలో భాగంగా గిరిజన గ్రామాలలో త్రాగునీరు, పారి శుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృ ష్టి సారించడం జరుగుతుందని, గ్రామాలలోని అంతర్గత ర హదారులు, మురుగు కాలువలు శు భ్రంగా ఉండేలా పర్యవే క్షించడం జరుగుతుందని తెలిపారు. గిరిజన గ్రామాలలో నె లకొన్న సమస్యలను పరిష్కరించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దుబార్ పేట్ లో 4 ఎకరాల జొన్న పంట దహనం



**ఇచ్చోడ మే 14(ప్రజా జ్యోతి )** ఇచ్చోడ మండలంలోని దుబార్ పేట్ (చివరి పల్లె) లోని సలాం నాగరావు కు చెందిన నాలుగు ఎకరాలలో ఉన్న జొన్న పంట దగ్ధం అయింది. గు రువారం పూర్తి గా కాలి బూడి దయ్యేంది. సలాం నాగోరావు మధ్యాహ్నం 12:30 గంటల వరకు అక్కడే పనిచేసి భోజ నానికి ఇంటికి వచ్చిన సమ యంలో మధ్యాహ్నం రెండు గంటల సమయంలో తన పం టకు నిప్పంటుకున్న విషయం తెలిసి హుటా హుటిన అక్కడి కి చేరుకొని అగ్నిమాపక సి బ్బందికి సమాచారం అందించారు. అగ్ని మాపక సిబ్బంది వచ్చేసరికి పూర్తిగా కాలి బూడిద అయింద ని వాపోయారు. ఈ విషయం తెలుసు కున్న మండల జీపీఓ పురుషోత్తం, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు సంఘ టన స్థలానికి చేరుకుని పంచ నామా నిర్వహించారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల దిలావర్‌పూర్‌లో పోషకుల అధ్యాపకుల సమావేశం




**ఆదిలావర్ పూర్ , మే 14,( ప్రజాజ్యోతి ).** ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల సందర్భంగా గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాల దిలావర్‌పూర్‌లో పోషకుల--అధ్యాపకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పి. సుదర్శన్ మాట్లాడుతూ తల్లిదండ్రుల సహకారం, పూర్వ విద్యార్థుల సలహాలు, ప్రజాప్రతినిధుల కృషి వల్లనే ప్రభుత్వ విద్యాసంస్థలు మరింత బలోపేతం అవుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలను అందిస్తున్నదని తెలిపారు. కళాశాలలో నాలుగు డిజిటల్ స్క్రీన్‌లను ఏర్పాటు చేసి, ఆన్‌లైన్ ద్వారా జేఈఈ, నీట్ వంటి పోటీ పరీక్షలకు శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. ఈ అవకాశాలను ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్పొరేట్, ప్రైవేట్ కళాశాలలకు దీటుగా అనుభవజ్ఞులైన అధ్యాపకుల చేత విద్యాబోధన జరుగుతోందని, ప్రజాప్రతినిధులు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రయోజనాలను సమాజంలో విస్తృతంగా ప్రచారం చేస్తే అడ్మిషన్లు పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ ఏడాది కళాశాల ద్వితీయ సంవత్సర ఫలితాల్లో 93 శాతం ఉత్తీర్ణత సాధించి ఉత్తమ ఫలితాలు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పి. సుదర్శన్, అమ్మ ఆదర్శ పాఠశాల కళాశాల వైస్ చైర్మన్ కవిత, కళాశాల ఏజీఎంసి సభ్యుడు రామారావు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అధ్యాపకులు మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.